
సంత్ నిరంకారీ
ఏప్రియల్ 2010
ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక
విడిప్రతి వెల రూ.7/-
SANTNIRANKARI
APRIL - 2011



Satguru Babaji, Nirankari Rajmataji and Pujya Mata Ji in the 'Shobha Yatra' on the occasion of Bhakti Parva Samagam

Some devotees who spoke during Bhakti Parva Samagam Dr. J.N. 'Hans', Gurpreet Arneja, Baldev Narang, Channi Faridabadi Sewa Singh Butter and Om Parkash 'Omi' Ji

Children of philosopher poet Vivek Shauq seeking blessings of Satguru Babaji and Pujya Mata Ji on the occasion of his Shardhanjali Samagam in Mumbai

SANT NIRANKARI TELUGU
సంత్ నిరంకారీ

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

APRIL 2011 (ఏకధాటిగా 12 భాషలలో ముద్రింపబడుతున్నది)

సంపుటి : 14 **సంచిక : 4**

EDITOR
Dr. K. GOPALA KRISHNA

SUB-EDITOR
K. BIKSHAPATHY

PUBLISHER
SANT NIRANKARI MANDAL
6-2-970, Khairtabad
Hyderabad - 500 004
Ph : 23317679

C.L. GULATI
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Web site : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360

DTP & PRINTED AT
SRI LAKSHMI GRAPHICS
Chikkadpally, Hyderabad

Each Copy : Rs. 7/-

ANNUAL SUBSCRIPTION
India / Nepal - Rs. 60/-
THREE YEARS SUBSCRIPTION - RS. 150/-
Asia / Middle East - Rs. 600/-
England : £10 Europe : ε15
America : $20 Canada / Austrila $ 25

LIFE SUBSCRIPTION
India / Nepal - Rs. 600/-
Asia / Middle East - Rs. 8000/-
England : £125 Europe : ε200
America : $225 Canada $ 300
Single Copy Rs. 7/-

విషయసూచిక

1. సంపాదకీయం — కె.గోపాలకృష్ణ 2
2. శ్రీ గురువచనామృతం — సద్గురు బాబాజీ 4
3. ఆం.ప్ర. భీమవరం – విశాఖపట్నం సంత్‌సమాగం — శ్రీరాం ప్రజాపతి 12
4. సద్గురు సుభాషితములు — పువ్వల జగన్నాధస్వామి 14
5. భక్తిగీతము — ఈశ్వరి 15
6. దాస హృదయ నివేదన — సురేష్ 16
7. సూక్తులు — ఆర్. రామసీత 17
8. భక్తిగీతం – నీస్మరణే వుండాలి — కె. గోపాలకృష్ణ 18
9. బాలలవేదిక – లఘుకథ — కిశోర్ డేనియల్ 19
10. నేను నీకు తోడుగా వున్నాను — జె.ఎన్. తివారీ 20
(స్మృతి – బాబాగురుబచన్‌సింగ్‌జీ)
11. ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం సంత్‌సమాగపు ఆనందోత్సవాలు — కె. సుశీల 22
12. మానవ ఐక్యత — కమలా అరోడా 24
13. విశాఖపట్నంలో గురుపూజాదివస్ — పి.వి.రావు 27
14. తాడేపల్లిగూడెంలో గురుపూజా దివస్ — కె. వెంకటేశ్వరరావు ..28

రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.

సంపాదకీయం

మానవైక్యత

ఆయామ్‌నిజో పరవేతి గణనాం లఘుచేతసామ్
ఉదారచరితానమస్తు వసుధైవ కుటుంబకమ్.

ఈ వసుధపై నివసించే మానవులందరూ అల్పులు, అధికులనే బేధభావం లేకుండ సద్వర్తనులై జీవింతురు గాకా అని శృతులు ఆదేశిస్తున్నాయి. కాని మానవులు ఆది మానవుడి నుంచి నేటి ఆధునాతన మానవుడి వరకు ప్రేమపూర్వక సహజీవనము గడుపలేకపోతున్నారు. కారణం మనసులో మానవత్వపు విలువలు, గుణాలు లేక పోవడం వల్ల. బహుమూల్యమైన మానవదేహాన్ని ధరించిన మానవుడు తనను సృజించిన మాధవ నిరాకార పరమాత్మని తెలుసుకోవాలనే తపనేలేదు. అందుచేత హృదయములో ప్రేమకు బదులు ద్వేషము, విధేయతకు బదులు అహంకారము, సహనం స్థానంలో వైరము నిలుపుకొని సాటి మానవులతో విరోధము పెంచుకుంటున్నారు.

ప్రపంచంలోనున్న అశాంతి, హింస, పర మత ద్వేషము, పరపీడనము, హత్యలు దోపిడీలు దొమ్మి మొదలగు అరాజకత్వమునకు కారణం మనిషికి మనిషి దూరంగా వుండటమే. ఇటువంటి దుస్థితిని తొలగించడానికి యుగయుగాలనుండి అవతార పురుషులు, ప్రవక్తలు సద్గురువులు భువిపై ఆవిర్భవించి అందరిలో ఉన్న విశ్వాత్మ జ్యోతిని (బ్రహ్మజ్ఞానం ద్వారా వెలిగించి మానవ ఐక్యతకు దోహదపడుతున్నారు. అట్టివారితో శ్రీకృష్ణపరమాత్మ, శ్రీరామచంద్రుడు, ఏసుక్రీస్తు. బాబా నానక్‌దేవ్‌జీ, హజరత్ మహమ్మద్ సాహెబ్ మొదలగువారు చిరస్థాయిగా నిలచిపోయారు.

1929లో సద్గురువు బాబా బూటాసింగ్‌జీ, 1943లో యుగపురుష్ బాబా అవతార్‌సింగ్‌జీ, 1962లో యుగప్రవర్తక్ బాబా గురుబచన్‌సింగ్‌జీ మహారాజ్ ఇట్టి పరోపకారంచేసి ధృవనక్షత్రాలవలె వెలుగొందుచున్నారు. నేటి సమయపు సద్గురువు యుగద్రష్ట నిరంకారీ బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు సర్వమానవాళికి తమ అపార కరుణ, కృపతో ఏకేశ్వర నిరాకార పరమాత్మ బోధతో బ్రహ్మజ్ఞానం ద్వారా ఆత్మోద్ధరణ గావించి దేశ విదేశాల్లో సత్‌సంగ భవనాలు స్థాపించి, సేవాదళాన్ని ఏర్పరచి విశ్వమానవ సౌభ్రాతృత్వం (Universal Brotherhood) విశ్వబంధుత్వాన్ని నెలకొల్పి బైబిల్ వాక్యం ప్రకారం సాటివారిని ప్రేమించు అన్న సందేశాన్ని క్రియాత్మకంగా నిరూపిస్తున్నారు. నేడు సద్గురుని కృప, శరణాగతిలో ఆత్మజ్ఞానం ద్వారా నిరాకార పరమాత్ముని బ్రహ్మజ్ఞానం పొంది, నిరంకారీ భక్తులు గురుదేవుని నేతృత్వంలో తాము పరస్పరంగా ప్రేమించుకుంటూ, సర్వమానవులను ప్రేమిస్తూ ప్రేమపూర్వక సహజీవనం కొనసాగిస్తున్నారు. దేహము – మనసు – ధనం పరమాత్మునిగా భావిస్తూ పంచ ప్రమాణాలను తూ.చా.పాటిస్తూ మానవసేవ – భగవత్‌స్మరణ సజ్జనసాంగత్యం చేస్తూ విశ్వ

బంధుత్వ సందేశాన్ని విశ్వంలో వ్యాప్తిచేస్తున్నారు. భూకంపం – సునామి – కరువుకాటకాలు వరద ప్రమాదాల్లో నిరంకారీ సేవాదళం, భక్తులు నిరంతరం మానవాళికి సేవచేస్తూ వస్తున్నారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి అవసరమైన రోగులను ఆదుకుంటున్నారు. సామాజిక రుగ్మతలు మూఢనమ్మకాలు తొలగించి, జాతి, కుల, మత వివక్షత లేకుండా వరకట్న నిషేధం, నిరాడంబర వివాహాలు, మధ్యపాన మాదకద్రవ్య నిషేధం, వైద్య–విద్యా, స్త్రీ సంక్షేమం కులాంతర సామూహిక వివాహాలు, సహపంక్తి భోజనం మొదలగు సేవలు చేయుచున్నారు. "సేవాహీ పరమోధర్మ" ఆర్యోక్తిని కార్యరూపం దాల్చుచున్నారు.

24 ఏప్రిల్, 1980న మానవైక్యత కొరకు ఆహుతి అయిన బాబాగురుబచన్‌సింగ్‌జీ మహారాజ్ గారికి చాచా ప్రతాప్‌సింగ్‌గారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, వారి అడుగుజాడల్లో మనల నందరినీ నడిపించాలనీ సద్గురువు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌ని ప్రార్థించుదాము.

– కె.గోపాలకృష్ణ

విజ్ఞాపన

సంత్ నిరంకారీ ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక

వార్షిక చందా రూ.60/- శాశ్వత చందా రూ.600/-

ఎమ్.ఓ. పంపవలసిన చిరునామా.:

ఎడిటర్, సంత్‌నిరంకారీ (తెలుగు) సంత్‌నిరంకారీ సత్సంగ్ భవన్,

6-2-970, ఖైరతాబాద్, హైదరాబాద్ -500 004.

డి.డి. పంపవలసిన చిరునామా:

సంత్ నిరంకారీ మండల్

హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004.

రెన్యువల్ : *ప్రతి సంవత్సరం వార్షిక చందా రెన్యూవల్ జనవరి నుంచి డిసెంబర్ వరకు చెల్లించాలి. మనియార్డర్ ఫారం మీద సరైన ఇంటి అడ్రస్, **టెలిఫోన్ నెంబర్** పోస్టల్ ఇన్‌డెక్స్‌తో సహా తెలుపగలరు. రెన్యూవల్ చేయకపోతే పత్రిక ఆగిపోతుంది.*

సభ్యులకు గమనిక: ఏ కారణము చేతనైనా మీకు పత్రిక అందనపుడు, చిరునామా మారినపుడు సభ్యత్వము రెన్యువల్ చేయునపుడు సరైన చిరునామాతో మీ చిట్ నెంబర్, టెలిఫోన్ నెంబరు తప్పక వ్రాయగలరు.

మీ రచనలు కాగితపు ఒకవైపే స్పష్టంగా మార్జిన్ వదిలి అర్థం అయ్యేలాగా గుండ్రని అక్షరాలతో రాసి పంపగలరు.

వ్యాసాలు, గీతాలు నిరంకారీ మిషను సిద్ధాంతాలు, సద్గురు ఉపదేశ ఆదేశాలు సమయపు సద్గురుని ద్వారానే బ్రహ్మజ్ఞాన ప్రాప్తి, మానవత్వము, ప్రేమ, విశ్వమానవ సోదరత్వం మొదలగు అంశాలు కలిగియుండాలి.

శ్రీ గురువచనామృతం

– నిరంకారీ బాబాజీ

15.11.2010 (సోమవారము)

సహనశీలతను జీవితంలో అలవర్చుకోవ దానికి సంతుల బోధనని మనకు ఉపదేశంగా చేసుకోవటం తప్పనిసరి.

– నిరంకారీ బాబాజీ

సాధు సజ్జనులారా! ప్రేమతో అనండి – ధన్‌నిరంకార్‌జీ!

ఈ 63వ ఢిల్లీ వార్షిక సంత్‌సమాగం యొక్క మూడవరోజు కూడా మొదటి రెండురోజుల వలె శాంతియుత వాతావరణంతో జరుపబడింది. భక్తుల హృదయాలు ఒకచోట కలిసినపుడు వారి హృదయ తరంగాలుప్రేమ, భక్తితో నిండుకుని వుండటం వలన వాతావరణమంతా సుఖంగా శాంతియుతంగా ఉంటుంది.

మీ అందరి హృదయాలలో అటువంటి భావ తరంగాల వల్ల ప్రతి ఒక్కరూ ఆనందాను భూతిని పొందారు. ఈ మూడురోజుల్లో ఎందరో వారి వాక్కుల ద్వారా ఈ సందేశాన్ని ఇచ్చినవారు. ఈ అమూల్య బ్రహ్మజ్ఞానం పొందారు. వారు ప్రభుని గుణగానం చేస్తూ జీవితంలో పరమాత్మకి ప్రాముఖ్యత నివ్వాలని వక్కాణించుచున్నారు. భిన్న భిన్న భాషల వారిని, భిన్న భిన్న వేషధారణ వారిని, భిన్న భిన్న

ప్రాంతాలవారి భావాలని ఈ మూడురోజులు విన్నారు. దీన్ని బట్టి ఆత్మ సంబంధం ఏ భాషతోగాని, నలుపు, ఎఱుపు దేహంతో గాని, ఏ స్త్రీ, పురుషునితో గానీ సంబంధంలేదని తెలుస్తుంది. వృద్ధ- బాల్యావస్థతో ఏ సంబంధం లేదు. ప్రాంతాలవారీగా, దేశాల సరిహద్దులతో సంబంధం లేదు. ఈ ఆత్మకి ఈ గుర్తింపులు ఏవీ వుండవు. ఆత్మ ఒక మూలము యొక్క అంశము. దేశము కాదు దీనికి ఏ దరి లేదు. సరిహద్దులేదు. ఇది బ్రాహ్మణుడు కాదు, క్షత్రియుడు కాదు, పంజాబీ, గుజరాతీ, సింధీ, మరాఠీ, అమెరికన్, జపానీలేక చైనీయుడు కాదు. ఈ ఆత్మ పరమాత్ముని అంశం. సర్వఘటాలలో ఈ పరమాత్మే వుండటం వలన దీన్ని పొంది గుణగానం చేస్తున్నారు. ఇతడు అందరిలో వుండటం వలన ఇతన్ని 'నీవు' అని సంబోధిస్తున్నారు. ఎదురుగున్న దాన్నే నీవు అంటారు. స్మరణ కూడా తూ హీ నిరంకార్ ఇతన్ని నీవు అంటూ పిలువబడుతుంది. మహా పురుషులంతా ఇలాగే అన్నారు.

నీవు నీటి ప్రవాహానివి, ఆహారం. నేను చేపని ఎలా అంతు తెలిసేది

ఎచెటెచట చూసినా అంతటా నీవే నిన్ను విడిచి నేనుండజాల

ఆ ప్రవాహం నా ఆహారం అని చెప్పలేదు. ఇతన్ని తన సమక్షం తెలుసుకున్నది. ఇట్టి ఎఱుక కారణంగా జ్ఞానం అనే పదము వాడబడుతుంది. అనగా నాకు ఇతని జ్ఞానం లభించింది అని అర్థం. ఎలాగంటే ఎవరైనా నాకు ఎలక్ట్రానిక్ గురించి తెలుసు అంటే అతనికి ఎలక్ట్రానిక్ జ్ఞానం వుందని అర్థం. మెడిసిన్ జ్ఞానమంటే మెడిసిన్ గురించి తెలుసు. ఇచ్చటకూడా ఆత్మలకు జ్ఞానం కలిగిందని జ్ఞాన చర్చ జరుపబడుతుంది.

జ్ఞాన అంజనము గురువు ఇచ్చాడు, అజ్ఞానపు చీకటి తొలగింది. హరికృప వలన సంతు లభించె, నానకుని మనసు ప్రకాశం అయ్యింది. ఈ జ్ఞాన ప్రకాశం బోధ లభించగానే యదార్థ స్వరూపం అవగతం అయింది. సంకీర్ణ భావాలు, లఘు పరిమితులు, జాతికుల మత భేదాల అడ్డుగోడలు ఈస్టర్న్ - వెస్టర్న్ బ్లాక్‌లు లేదా Regionalism (ప్రాంతీయత) తొలగిపోయాయి.

Communalism (సాంప్రదాయకత్వము) లేదు. అన్ని సమాప్తమయ్యాయి. జీవితంలో ఈ సత్యబోధ లేనిచో దాని పరిణామము అనుభవించాలి. దేశంలో, విశ్వంలో అనుభవించుచున్నారు. ఒకరినొకరు సహించడం లేదు. ఎన్నో భేదభావాలు చెలరేగుచున్నాయి. ఈ విషయాన్ని గురించి కవులు ఇలా చెప్పారు.

సుఖము - శాంతితో జీవించాలంటే సహనంతో వుండాలందరు.

విభిన్న పుష్పాలు ఒక గుచ్ఛంలో వున్నటుల మనమందరమూ సహనంగా వుండాలి.

గులాబీ పువ్వు తనతో వున్న పువ్వును ఇచటినుండి పొమ్మనలేదు. అలా పూలు కలిసి వుండటం వలన పూలకే గాక, తోటకి కూడా అందమొచ్చింది. భేదభావాల కారణం వలన అసహనశీలత (intolerance) ప్రపంచమంతా

వుండటం మనం చూస్తున్నాము. రెండవవైపు మహాపురుషులు, సంతు జనులు, గురువులు, రుషులు,ప్రవక్తలు, మేము భిన్నత్వంతో వుంటూ కూడా ఏకత్వంసూత్రంలో కూర్చబడివున్నామని సందేశ మిస్తున్నారు. అందుచేత మనమందరమూ కలిసి మెలిసి జీవనయాత్ర సాగించాలి.

Co-existance (సహ–అస్తిత్వం) పదాన్ని మనము వింటూ చదువు చెప్పే భావం అందరూ ఐకమత్యంతో మెదలాలి. Co-existance శబ్దం వరకే కాదు. దీనికి ముందు ఇంకొక పదాన్ని కలపాలి. Peaceful (శాంతిపూర్ణ) Peaceful-Co-existance (శాంతిపూర్ణ సహజీవనం) మనం పోరాటం చేసినప్పుడు గూడా సహ–జీవనం వుంటుంది. మనం శాంతిమయంగా సహజీవనం గడపాలి. ప్రేమ–నమ్రతగా పరస్పరంగా జీవించాలి. అజ్ఞానం వల్ల బాధతో జీవిస్తున్నాము. ఈ భువిని ఒక గృహంగా భావించినచో మనము విభజింపబడిన గృహములో వుంటున్నామన్నమాట.

సత్యబోధ కాగానే మనము భేదభావా లన్నింటికీ అతీతంగా మన నిజమైన ఆధారంపై నిలువ గలుగుదుము. ఇట్టి జాగృతి ద్వారా సాగించిన జీవితం సార్థకమయజీవితంగా, వరదానంగా వుంటుంది. ఎన్నో సమస్యల్ని మనం పరిష్కరించు కుంటూ వస్తున్నాము.

Everything has been figured out except how to live.మనం ప్రతివస్తువును అన్వేషిస్తున్నాము. కాని ఎలా? జీవించాలనేది మాత్రం తెలుసుకోలేకపోతున్నాం. ఎలా జీవించాలని తెలియకపోతే ఏమి అన్వేషించాము. ఏమి తెలుసు కున్నాము? ఇది మొదటినుంచి ప్రశ్న చిహ్నముగానే వున్నది. మనం ఎన్నో తెలుసుకున్నాము. సమస్యల్ని తీర్చగలిగాము. పలురంగాల్లో అభివృద్ధి పొందాము. ప్రగతి సాధించాము. ఎక్కడికి ఎలా విద్యుత్తుని పంపాలని figuredout తెలిసింది. ఎలా Business Empire వ్యాపార సామ్రాజ్యం స్థాపించాలి మొదలగునవి. ఈ జీవితం జీవించే సామర్థ్యం గలిగివుండాలి. ఈ విషయాన్ని ఇంకా తడుము కుంటూనే వున్నాము. దాన్ని ఇంతవరకు స్పృశించనే లేదు. జీవితమంతా నిరర్థకంగా గడిపేస్తున్నాము ఈ సందేశాన్ని మహాపురుషులు మానవులకు ఇస్తున్నారు. కృత (సత్) త్రేతా, ద్వాపర, కలియుగంలో కూడా ఏసుప్రభువు, హజరత్ మొహమ్మద్ సాహెబ్ తుకారాంజీ, నామ్‌దేవ్‌జీ, పోతన్నగారు, వేమన్నగారు, రవిదాస్‌జీ, కబీర్‌జీ, మీరాబాయిజీ, ఎన్నో పేర్లు మన సమక్షంలో వున్నాయి. వేర్వేరు సమయాల్లో ఈ సందేశమిచ్చారు. ఒకచోట సూపీసంతుల రూపంలో భుల్లేషాజీ, ఫరీద్‌జీ, ప్రకటమయ్యారు. ఒకచోట రాజుహుసేన్ ఒకచోట మియా బాహూ ప్రకట మయ్యారు. ఈ ప్రకారంగా అనేకులు వలీ, పీర్–పైగంబర్‌లు అందరూ మనమందరం సత్య పరమాత్ముని జ్ఞానం పొందాలని ఉద్బోధించారు. మన జిజ్ఞాస ఇటువైపే వుండాలి. కాని ఇటువైపు ఉండటం లేదు. ఆకారణం చేత అంధకారం వ్యాపించివున్నది. భేదభావాలు పెరిగిపోతున్నాయి, వైరద్వేషాల జ్వాలలు తీవ్రతరమౌతున్నాయి.

మానవజాతికి నష్టం వాటిల్లుతున్నది. భక్తులు, మహాపురుషులు, నష్టం కలగకుండా చేస్తున్నారు. ఇలాంటి వారే ధర్మాత్ములౌతారు. అట్టివారు అజ్ఞానాన్ని భ్రమలు-భ్రాంతులను పెంచకుండా ప్రేమ-కరుణ సహనత్వం వైపు నడుస్తూ నడిపినారు. వారే నిజమైన ధర్మాత్ములు Intolerance (అసహనత్వము) నింపేవారు, మనసులలో భ్రమలను నింపేవారు ఎప్పటికి ధార్మికులు కాజాలరు. వారు ధర్మం కొరకు సేవ చేయజాలరు. వారు Dis-service (సేవా వ్యతిరేకం) అట్టివారు ధర్మంపేరుతో మనలను దోచుకుంటున్నారు.

ఒక ఆఫ్రికన్ నేత ఒకసారి ఇలా పలికాడు – మతప్రచారకులు ఇక్కడికి వచ్చినపుడు వారివద్ద బైబిల్ వుండెను. మావద్ద భూమి వుండెను. వారు మమ్ములను ప్రార్థన చెయ్యమని చెప్పారు. మేము మా కళ్ళు మూసుకున్నాము. కండ్లు తెరవుగానే మావద్ద బైబిల్ వుంచి వారు భూమిని తీసుకున్నారు. (ఆంగ్లమూలానికి అనువాదం) మా వద్ద వున్నది తీసుకుని వెళ్ళారు. చెప్పేభావం ఉద్ధేశ్యమేమిటి? భూమిని ఆక్రమించారు. లేక దేశాలపై రాజ్యాధికారం సాగించటమా? (భారత్‌లో కూడా) కొందరుట్రేడింగ్ (వ్యాపారం) కంపెనీగా మారి ప్రవేశించారు, వెనుక ఉద్దేశం వేరు – భవిష్యత్తు ఉద్దేశ్యం వేరు. అది కూడా dis-service of humanity (మానవత్వపు పేరుతో చెడుసేవ) అవుతుంది. ఇచ్చట మహాపురుషులు – సంతు జనులు అట్టి నిర్మలత్వాన్ని గురించి చెప్పుతున్నారు. teaching with same very intention (నీతివంత బోధ చేయుట) ఇటువంటివి బోధించే వారు మనహితమును కోరేవారు, అటువంటి వారి చేతనే హితము జరుగుచున్నది. మన లక్ష్యం వరకు చేర్చేవారు అటువంటి వారు భవసాగరము దాటించెదరు. ఇదే సందేశాన్ని మాటలద్వారా సర్వ మానవులకు ఇయ్యబడుతుంది. ఓ మానవులారా మీ జీవిత పరమార్థాన్ని తెలుసుకోండి. ఈ జీవితప్రాముఖ్యత ఏమిటి? మన జీవితం సార్థకంగా గడపాలి. Purposeful life(ఉద్దేశ్యపూర్ణజీవితం) దీని విలువ పెంచాలి. నీటి ప్రవాహంలా వృధాగా గడపొద్దు. ఒక నీటిపైపు పగిలిపోతే ఉపయోగం లేకుండా నీటి వరదలా పారినటుల దారిని బురదగా చేస్తుంది. ఈవిధంగా మన జీవితం వృధా కాకూడదు.

ఒక రోజుకి 24,000 సార్లు శ్వాసలు జరుగుతున్నాయనుకుంటే దాన్ని మన వయసుతో గుణించండి. రోజుకు 24,000 అయితే 365 రోజులకు ఎన్ని అవుతాయి. నేను ఇప్పుడు 40, 60 లేదా 70 సంవత్సరాల వాడిని అనుకుంటే ఈ లెక్క ఎంతవరకు వుంటుంది. ఈ శ్వాసలతో ఏమి చేసాను? ఇన్ని శ్వాసలు పీల్చుకుని జీవితాన్ని అనుభవించాను. ఏమైనా మంచి చేశామా? అందుచేత మహాపురుషులు – సంతులు ప్రతి మానవుడు తృప్తిగా ప్రపంచమంతా సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నారు. ఇప్పుడైతే ఈ భూమిని కూడా నాశనం చేయడానికి మానవులు తలంచుచున్నారు. ఇందువలనే ఒకచోట Global warming (విశ్వ ఉష్ణత) చర్చ జరుగుతుంది. ఒకచోట Ecological Balance (పర్యావరణ సంతులనము) విషయం చెపుతున్నారు. వాటివల్ల అనేకరకాల

Calamities (ప్రాకృతిక ఆవదలు) పెరిగి పోతున్నాయి.

మనము దీర్ఘంగా ఆలోచిస్తే వాటికి కారణం మానవుడే Resources (సంసాధనలు) ని Exploit (దురుపయోగం) చేయబడుచున్నాయి. కొన్ని ప్రలోభాలకు గురై కొందరు precious species (దుర్లభ జీవులు)ల చర్మాలను ఉపయోగించా లంటారు. వాటిని వధించుచున్నారు. ఒకచోట Ivory (అలంకరణ వృద్ధికై ఏనుగుదంతాలను) ప్రలోభానికి లోనై, ఆ పశువులను నిర్మూలిస్తున్నారు. కొందరు అధిక లాభార్జితం కొరకు వృక్షాలను సమూలంగా నాశనం చేస్తున్నారు. ఎన్నో విషయాలు ప్రకృతి పరంగా సాటి మానవులకు నష్టం కలిగించుచున్నారు. మహాపురుషులు-సంతులు అన్ని కోణాల్లో మన ధ్యానాన్ని మళ్ళిస్తున్నారు.

గతంలో కూడా మిషన్ ద్వారా సహకార మియ్యబడింది. ఎలాగంటే ఈ సంవత్సరం కూడా వృక్షారోహణ జరుపబడింది. ఆగస్టు నెలలో ఇచ్చట పరిసర ప్రాంతాల్లో మరియు రోడ్డు ప్రక్క వేలవృక్షాలు నాటబడినవి. ఈవిధంగానే పరిశుద్ధ ఉద్యమం నడుపబడింది. ఆ సమయానదాసుడు ఈ పంక్తినే చెప్పాడు.

Dont blow this planet such planets are too fine. అనేక (Planets) గ్రహాలు కన్నా భూగ్రహం శుష్కించిపోతున్నది. ఈ భూమిలాంటి స్వరూపంగా ఎక్కడా కనిపించలేదు. మన స్వార్థాన్ని అరికట్టాలని మహాత్ములు కోరుతున్నారు. మనం ఇతరుల గురించి రాబోయే తరాల వారిని గురించి ఆలోచించాలి. మనకు పిల్లలు – సంతానం వున్నారని యోచించాలి., మన పిల్లల తరువాత వారికి కూడా పిల్లలున్నారు మనకు మనమే మన కుటుంబంగా ముందుకు సాగుతున్నాము. మనం తలపెట్టిన కీడు ప్రకృతికి మానవత్వానికి మన మనుగడకే ముమ్ముందు ముప్పు తెచ్చిపెడుతుంది. మనమే నష్టపోతాము.

లాభం కలుగుతుందనుకొంటాము. కాని యదార్థంగా నష్టపోతున్నాము. ఒక మనిషి ఒక దుకాణానికి వెళ్ళాడు. అతను 20 డాలర్ల బిల్లుని కౌంటర్ దగ్గర ఇచ్చాడు అతను షాపు యజమానిని గొలుసు చూపించమని అడిగాడు. దుకాణం యజమాని డోరు తెరిచి హారం తీస్తుండగానే వచ్చిన మనిషి అతనిపై తుపాకి ఆనించి నీ దగ్గర వున్న ధనం అంతా తీసి నాకిచ్చేయ్ అన్నాడు. షాపు యజమని భయంతో కంపిస్తూ డబ్బునంతా తీసిఇచ్చాడు. డబ్బు తీసుకుని అతడు బందిపోటువలె పలాయనమయ్యాడు. దుకాణంలో పనిచేసేవారు యజమానినవ్వుతూ వుండటం చూసారు. ఆ మనిషి డబ్బంతా తీసుకుని పోయినా గానీ, మీరు ఎందుకు నవ్వుతున్నారని అడిగారు. యజమాని ఇలా సమా ధానం చెప్పాడు. అతడు ఇరవై డాలర్ల బిల్లు ఇక్కడే వదిలివెళ్ళాడు. మా బిల్లు పదిహేను డాలర్లే. నేను ఐదు డాలర్లు సంపాదించాను. (ఆంగ్లమూలానికి భావానువాదం) ఈవిధంగా మనము లాభం పొందామనుకుంటాము. కాని జరిగేది నష్టమే.

మహా పురుషులు భక్తులు సదా ఇలాగే జాగృతిని కలిగించారు. మానవులారా! ఆలోచించండి. Light your tomorrow today (రేపు

దీపం వెలిగించాలంటే ఈ రోజే వెలిగించండి.) ఆత్మోద్ధరణ ఈరోజే చేసుకోవాలి. tomorrow పరలోకం చక్కబడాలంటే ఈరోజే చేసుకోవాలి. స్వాసలు వదిలిపెట్టిన తరువాత కాదు. భవిష్యత్తు మంచిగుండాలంటే నేడు ఆసాధనాలను సమకూర్చుకోవాలి. నేడే అడుగులు ముందుకు వేయాలి. ఈరోజు చెడగొట్టుకుంటే ముమ్ముందు అంధకారమే వుంటుంది. ముందు సుఖశాంతులు పొందలేము.

చెప్పేదేమనగా యుగాల నుండీ మహా పురుషులు – సంతులు భక్తులు ఇచ్చిన సందేశాన్ని మానవుల వద్దకు చేరింది. మానవులు వాటిని వున్నదున్నట్లుగా ఉపయోగించుకుంటే లాభాన్వితులయ్యేవారు. ఈవిధంగా సత్యం నలువైపులా వ్యాపించాలి.

ఈ సత్యం జీవితంలో ప్రతిబింబించాలి. పశువులకన్నా మానవులు మిన్నని నిరూపించబడాలి. వివేకులు లాభ-నష్టం దేంట్లో వున్నదో ఆలోచించెదరు. ఇలాగే నిరూపించాలి. ఇలాగే శుభాకాంక్షలు తెలుపుతూ ప్రార్థన చేయుచున్నారు.

మనం పోట్లాడుతున్నప్పుడు సహ-జీవనం అప్పుడు గూడా వుంటుంది. మనం శాంతియుతంగా సహ-జీవనం గడపాలి. ప్రేమ-నమ్రతతో పరస్పరంగా ఒకరికొకరుగా ఈ విధంగా జీవించాలి. అజ్ఞానం వల్ల మనము బాధలకు గురవుతున్నాము. బ్రహ్మజ్ఞానం ద్వారా ఈ బాధలను తొలగించుకొని మానవత్వవిలువలు పెంచుకోవాలి.

సాధు సజ్జనులారా మీరందరూ సంతుజనులు – భక్తజనులు సత్య జ్ఞానాన్ని పొందారు. మీకు నిరంతరం సత్సాంగత్యం లభిస్తుంది. ఇట్టి అమూల్యవచనాలు వింటున్నారు. ఈ వెలుగులో జీవిస్తూ ఈ ఆదేశ-ఉపదేశాలను మరియు బోధనలను బలపరుచుకొని, జీవితంలో ఆచరిస్తూ జీవిస్తున్నారు. ముమ్ముందు కూడా ఇలాగే చరించాలని ప్రార్థించుతూ శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము. నిజమైన ధర్మము దేన్ని అంటారని నిరూపింపబడాలి.

లోకంలో కనిపించే ధర్మము,లోకులు చెపుతుంటారు, వారు మమ్ములను ఎక్కడినుంచి ఎక్కడికో తీసుకెళ్ళారంటారు. ఎలాంటి అడ్డుగోడలు కడుతున్నారు. ద్వేషాన్ని మన మనసులలో నింపుతున్నారు. సత్యమైన ధర్మము మానవత్వము, ఆధ్యాత్మికత. ఇవి జీవితంలో ప్రవేశిస్తే ఇక ప్రేమ (Love), దయ (Compassion), సహనశీలత (Tolerance), హృదయంలో నిండుకుంటాయి. నేడు కవి మహాజనులు అందరూ సహనాన్ని పెంచుకోవాలని కవిత్వం చెప్పారు. నేడు Tolerance Level (సహనం లెవెల్) దిగజారిపోతుంది. Social Fabric(సామాజికనేత) కూడా నిక్రృష్టంగా ప్రబలుతుంది. రోడ్డుపై నడిచేటప్పుడు 60 లేక 120 సెకన్లు ఎదుటివాహనం దారి ఇయ్యకపోతే వెనుకవాహనం నడిపేవాడు ముందుకి parallel (సమానంగా) బండి నిలిపి తుపాకీతో అతన్ని చంపేశాడు. ఇదే మన Tolerance(సహనశీలత) గృహాల్లో నివశిస్తాము. రక్తసంబంధ కుటుంబము అంటాము. ఒకరినొకరిని సహించుకోలేము.

అడుగడుగునా అసహనం (intolerance) యీ విషయాన్ని మహాపురుషులు చెపుతున్నారు. సామరస్యం పట్టణాల్లో,దేశాలలో శాంతి-సామరస్యం వుండాలని అంటాము. కాని (Social level) చిన్న లెవెల్ ఇంట్లోని కుటుంబాలలో గూడా శాంతి, సౌఖ్యం వుండాలి. ఝగడం-పొట్లాట వద్దు. నువ్వెంత - నేనెంత అని అనకూడదు కఠోరవచనాలు పలుకవద్దు. నిరాదరణ వద్ద హృదయాన్ని గాయపరిచే మాటలు మాట్లాడవద్దు. మధుర హిత పలుకులు, సద్ వ్యవహారము. ఒకరిబాధలు దుఃఖాలు మరొకరు పంచుకోవాలి. పరస్పరం సుఖం కలిగించాలి. కానీ ఓపిక లేదు. సహించేది లేదు. రోజు చూస్తున్నాము.

దాసుడు మొదటే చెప్పినటుల జాతిని సహించరు. వేరే మతాల - జాతుల వారిని సహించరు. వేరే భాషల వారిని సహించరు. తూర్పు దేశాల వారు పశ్చిమదేశానికి వస్తే వారిపై దాడిచేస్తున్నారు. ఆస్ట్రేలియాలో కూడా మనం చూసాము. సౌత్‌ఆఫ్రికాలో (rationalism) రంగుబేధం అధికంగా మనం చూసాము. కొన్ని బహిర్గతంగా, కొన్ని లోలోపల సహనం లేక జరుగుచున్నవి. ఆదేశాల్లో కూడా (discrimination) భేదభావాలు ఉన్నట్లు చూస్తున్నాము. ఒకరి జాతిని ఒకరు సహించరు. మతాన్ని, ఆహారపానీయాల్ని, విధానాల్ని వెంట్రుకలు లేనిచో సహించరు. తెల్లబడితే సహించరు. ఏవిధంగానైనా అసహనము ఎక్కువైంది.

పరమాత్ముని అందరిలో అంతటా కను గొంటే, సర్వాధారమని తెలుసుకుంటే అన్నిటినీ సహిస్తాము. ప్రభుని హృదయంలో నిలుపుకుని ఇతని జ్ఞానంలో వుంటే, మహాపురుషుల స్వభావం వలె మన స్వభావం వుంటే అందరితో నిర్వైర్యముగా వుంటాము.

శత్రువు లేడు మిత్రుడు లేడు అంతా మనవారే. ఈవిధంగా అద్వైతం లేకపోతే మదిలో ద్వేషం పెరుగుతుంది. అటువంటివారికి అందరూ మనవారే అవుతారు. intolerance (అసహనత్వం) వుండదు. సత్యజ్ఞానం కలగాలి. దైవాన్ని మదిలో నిలుపుకోవాలి. సంతులవలె బుద్ధివికాసం కలగాలి. ఇది చదువుట, చదివించుట వలన లభించేది కాదు. మాటల వల్ల కాదు. చాలా సంవత్సరాల క్రితం దాసుడు ఒక దృష్టాంతం ఇచ్చాడు. ఒక ఇంట్లో ఒక భర్త చదువుతున్నాడు భార్య వచ్చి అన్నం తినండి అని చెప్పింది. లేదు కాసేపాగి తింటానన్నాడు మరలా వచ్చి అన్నం తినండి అని చెప్పింది. లేదు కాసేపాగి తింటానన్నాడు. మరలా వచ్చి అన్నం తినండి అన్నది. ఇప్పుడొద్దు అన్నాడు. మూడవ సారి రాత్రి రెండు అయింది. అన్నం తినండి అన్నది. భర్త లేచి కోపంతో భార్యపై చదివే పుస్తకం విసిరాడు. బరువుగా వున్న పుస్తకం భార్య నుదుట తగిలి రక్తం కారుచుండెను. పత్నికింద పడివున్న భర్త చదివే పుస్తకాన్ని చూసింది. దానిపేరు Tolerance (సహనశీలత) మూడుసార్లు పిలవటం వలన భర్త సహనాన్ని కోల్పోయాడు. పఠనం వల్ల, నినాదాలతో పని జరగదు. సంతుల బోధ, గురుబోధ వలన సంభవము. భువిపై చక్కగా జీవించగలం. మనకు, ఇతరులకు లాభం కలుగుతుంది.

పరమాత్మ అందరి హృదయాల్లో వసుదైవ కుటుంబం మనే భావన నింపాలని ప్రార్థన. మన హృదయంలో ఇతరుల హితభావం వుండాలి. ఒక్కోసారి పరిస్థితుల ప్రభావం వుంటుంది. ఒక వృత్తాంతం చదవటం జరిగింది. అందులో పశ్చిమ దేశంలో బస్‌ని నడిపే డ్రైవర్ ఆసియాకి చెందినవాడు ఆ డ్రైవర్ కండక్టర్ పనికూడా చేస్తున్నాడు. బస్ స్టేజ్ దగ్గర ఆగింది. ఆ బసులో 6 గురికి మాత్రమే స్థలమున్నది.

ఆరుగురు ప్రయాణికులు ఎక్కి కూర్చున్నారు. మిగతా బయట వున్న వారు మమ్ములను ఎక్కించుకోండి అంటూ అరుస్తున్నారు. అప్పుడు బస్ డ్రైవర్ ఇలా చెప్పాడు. ప్రియ సజ్జనులారా బస్‌లో స్థలం లేనందుకు బాధపడుతున్నాను. కాని హృదయంలో మాత్రం మీ అందరికీ స్థానం వున్నది. (ఆంగ్లమూలానికి భావానువాదం) ఒకసారి నిస్సహాయ పరిస్థతి కలుగుతుంది. మన హృదయంలో స్థానముండాలి. మదిలో దుర్భావన వుండకూడదు. ఎవరినీ నీచంగా చూడొద్దు. ఎవరినీ చులకనగా తలపెట్టొద్దు. మన జీవితం ఆదర్శంగా వుండాలి.

ఈ రోజు మూడవరోజు గూడా సమాగం యొక్క ఆనందాన్ని అందరూ పొందారు. సత్‌సంగమే కాకా మిగతా విషయాల్లో కూడా, ఎటువైపు వెళ్ళినా సుగంధమే, ప్రేమతరంగాలే వ్యాపించివున్నాయి. అందరినీ దర్శించుకుంటూ నవ్వులొలికిస్తూ, అందరినీ గౌరవిస్తూ మూడు రోజులు మధురంగా గడిపారు.

ఇప్పుడే చర్చించారు. 3 తారీఖు ఉదయం వర్షం కురిసింది. అంతా తడిసింది. మహా పురుషులుండే షామియానాలు తడిశాయి. దాసుడు వచ్చి చూడగా ఎవరు ఆందోళన చెందినట్లు కనబడలేదు. అప్పుడు గూడా అందరూ నాట్య మాడుతూ గానం చేసారు. మహాపురుషులు సంతులు – భక్తజనులు అన్ని పరిస్థితుల్లోనూ ఆనందంగానే గడిపారు. Positive (సకారాత్మకంగా) వున్నారు. ఒకవేళ Negative (నకారాత్మక) వుంటే అడుగడుగునా దెప్పిపొడిచేవారు. అలాగైతే శాంతంగా, సౌఖ్యంగా వుండేవారు కాదు. విమర్శలకు గురి అయ్యేవారు. Positive (సకారాత్మకంగా) వుంటే ఆనందమే ఆనందం. లోకంలో ఈ ఆనందం చాలా (rare) అరుదైన commodity (దుర్లభమైన వస్తువు) లభిస్తుంది.

భక్తులకే ఈ ఆనంద అవస్థ తెలుసు. లోకులారా ఈ ఆనందం మీరూ పొందాలంటే ఈ సద్గురుని శరణానికి రావాలని తెలియచేస్తున్నారు. అటువంటి ఆలోచన, భావం కలిగివుండాలి. దాసుడు ఈ పలుకులతో మీ నుంచి విరామం కోరుతున్నాడు.

సాధు సజ్జనులారా! ధన్ నిరంకార్!

సమర్పణ: రాజ్‌పాల్ నాసా, చండీగర్

అనువాదం – జి.కె.

ఆం. ప్ర. భీమవరం - విశాఖపట్నం సంత్‌సమాగం

- శ్రీరాం ప్రజాపతి

భీమవరం, ఆంధ్రప్రదేశ్, 8 ఫిబ్రవరి:-

సద్గురు బాబాహరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు, ఇచ్చటి కేశవరావు, హైస్కూల్‌లో ఏర్పాటు చేయబడిన భవ్య సత్‌సంగ సభలో ఇలా ఉద్బోధించారు. పరమాత్మని అనేక నామాలతో పిలుస్తారు. కాని ఇతడు ఒక్కడు దక్షిణ భారతసంతులు భక్తులు ఇటువంటి శుభసందేశ మిచ్చారు. నీళ్ళకి అనేక నామాలున్నాయి. నామాల వరకే పరిమితం కావద్దు., నామాలవాడిని గుర్తించాలి. ఓ మానవానీవు లోకంలో నీ మానవజన్మని సఫలం చేసుకో. సమయం గడిచిపోకముందే ఈ సత్యాన్ని అనుభూతి చెందుము. ఈ సందేశం ఈ రోజు కూడా ఇవ్వబడుతుంది.

జలము దేనిచేత అవుతంది అని తెలుసు. జలాన్ని నీళ్ళు,తన్ని, మరియు ఆబ్ అని కూడా అంటారు. నీరు హైడ్రోజన్ మరియు ఆక్సిజన్ మిశ్రమం. ఇదంతా తెలుసుకున్నా కానీ కార్యం నెరవేరదు. దాన్ని తాగితేనే దాహం తీరుతుంది. ఈవిధంగానే పరమాత్ముని గుణగణాలు తెలిసియున్నను ఇతని బోధ అవసరము. 'శివ-జీవైక్యం కనరయ్యా'. భావం శివుడు - జీవుడు ఒక్కడే అని సద్గురువు పలికాడు పరమాత్ముని నామాలను జపించుట వలన, విగ్రహాల పూజ, అర్చన చేయుట వలన ఫలితము లభించదు. జ్ఞానదృష్టి పొందితేనే ఇతడు తోడునీడగా కనిపించుతాడు. అందుచేత బ్రహ్మజ్ఞానుల సహవాసము అవసరమని చెప్పబడినది. ఈ సత్యము అందరిలోనూ, అన్నిటి లోనూ వున్నది. దీన్ని తెలుసుకొమ్మని తెలుగులో సందేశ మియ్యబడుతుంది. ఈ పరమశక్తి బ్రహ్మాండమంతటా వ్యాపించివున్నది. చిత్రకారుడుంటేనే చిత్రాలు వుంటాయి. ఈవిధంగానే సృష్టికర్త వున్నాడు కనుక సృష్టి (శిల్పం) వున్నది. శిల్పాల సృష్టి నిర్వహణ ఈ పరమశక్తి వలనే జరుగుతుంది.

జగత్తు నుండి వైరము, ఈర్ష్య, ద్వేషము తొలగిపోవాలి. ఈ పరమాత్మ అమృతము, నిర్మలము, పావనము, ఏకరీతిగా వుండేది. ఇతనితోని కలిసి వున్నవారు నిర్మలతని, పవిత్రతని పొందుచున్నారు. జీవితంలో నిర్మలత్వం, పావనత్వం తేవడానికి ఈ పరమ ఉనికితో కలిసివుండాలి. దీని అనుభూతిలో జీవనయాత్ర ముగించాలి. ఇతని సంకల్పంలో వుంటూ జీవించాలి. ఈ విషయాన్నే భక్తపోతన, వేమన, సహజోబాయి,కబీర్‌దాసు సహా ఇతర భక్తులు చెపుతూ వచ్చారు.

సత్‌సంగ్ మహాసభలో సంతనిరంకారీ మండల్ యొక్క ఉపప్రధాన్ శ్రీ దేవరాజ్ బజాజ్‌గారు మరియు ఆంధ్రప్రదేశ్ జోనల్ ఇన్‌చార్జ్ బహన్ మోహినీ అహూజాగారు కూడా వారి భావాలు వ్యక్తం చేశారు. చివరిగా స్థానిక ముఖి శ్రీ సాయిప్రసాద్ రాజు గారు కృతజ్ఞతలు తెలిపారు.

సత్‌సంగ్ సభలో పట్టణంలోని ధార్మిక ప్రియులు సమావేశమై సద్గురుని సందేశం విన్నారు. 7 సంవత్సరాల తరువాత సద్గురుని దర్శనం పొంది తెలుగు భాషా సోదర సోదరీమణులు పరమానందభరితు లయ్యారు. 7 ఫిబ్రవరి రాత్రి, సద్గురు దర్శనం భీమవరంలో పొంది భక్తులు ప్రమేపూర్వక అభినందనలు సద్గురువుకి పలికారు. భీమవరం నుండి 8 ఫిబ్రవరి నాడు కళ్యాణ యాత్ర విశాఖపట్నం వైపు సాగేముందు

ఆంధ్రప్రదేశ్ యొక్క తూర్పుగోదావరి జిల్లాలోని పెద్దాపురం మరియు విశాఖపట్నం జిల్లా యొక్క కసింకోటలో సద్గురువు భక్తులకు దర్శనమిచ్చి విశాఖపట్నం చేరుకున్నారు.

విశాఖపట్టణం: 9 ఫిబ్రవరి నాడు సద్గురుబాబాజీ క్రాంతినగర్‌లోని సత్సంగ్ భవనంలో శ్రద్ధాళు భక్తులను సంబోధిస్తూ ఇలా ఉద్బోధించారు. ఇచ్చట నివసించే భక్తజనులు దేశసేవలో సహకారమిస్తూ భక్తిని దృఢపరిచే యత్నములో వున్నారు. భక్తిభావాలు వుంటే మనసు శుద్ధి అవుతుంది. భక్తిలో లీనం కావడాన్ని భక్తుడు కోరుకుంటాడు. ప్రతి రోమంలో ప్రేమ నిండి వుండాలి. ఇలాంటి ప్రేమ కలిగివుంటే ఇక మైకం అవసరం లేదు. ఇట్టి భావాలు కలిగి జీవించేవారి జన్మ ధన్యమౌతుంది.

విశాఖపట్టణం 'ఆంధ్రప్రదేశ్', 9 ఫిబ్రవరి : ఇచ్చట యం.వి.పి. కాలనీలోని అల్వర్‌దాస్ మైదానంలో ఏర్పాటు చేయబడిన సత్‌సంగం నిరాకార పరమాత్ముని తెలుసుకొని భక్తి చేయాలి. ఇతని బోధ వలనే ఆత్మకి మోక్షం లభిస్తుంది. సమయము ఉండగానే దీన్ని పొందాలని ప్రతియుగంలో సందేశమివ్వబడింది. ఏ కొద్దిమందో దీని మహత్యం తెలుసుకొని ఈవైపు ముందంజవేస్తారు. భౌతికవస్తు ప్రాప్తినే తన తెలివి అని అనుకుంటాడు. సంసారిక పదార్థాలు అవసరమే కానీ మోక్షప్రాప్తికై దీని మూలాన్ని తెలియాలి. ఆత్మవలనే శరీరము క్రియాశీలము, విలువ. ఈ సందర్భంగా ఒక దృష్టాంతం వినిపించారు. ఒక శేఠుకి ఒక పుత్రుడుండెను. ఆ పుత్రుడు నదిలో స్నానం చేయాలని కోరాడు. శేఠు తన నౌకర్‌తో తన కుమారుణ్ణి నదిలో స్నానం చేయించి తీసుకుని రమ్మన్నాడు. తీసుకెళుతుండగా, సేఠు తన పుత్రుడు ధరించిన విలువైన ఆభరణాలను భద్రంగా చూడమని చెప్పాడు. కుమారుడు స్నానం చేస్తున్నాడు. నౌకర్ ఆ బాలుని విలువైన వస్త్రాలు, ఆభరణాలు చూస్తున్నాడు. ఇంతలో బాలుడు ఆ నదీ ప్రవాహంలో మునిగిపోతున్నాడు. రక్షించమని కేకలు పెడుతున్నాడు. ఆ కేకలు వినికూడా నౌకర్ మౌనంగా వున్నాడు. ఇంతలో ఆ సేఠు అక్కడికి చేరుకున్నాడు. నౌకర్‌తో నా కొడుకు మునిగిపోతుంటే చూస్తూ ఎందుకు వూరుకున్నావు అని గద్దించాడు. సేఠు గారు మీరే విలువైన వస్త్రాలను, నగలను చూస్తుండమని చెప్పారు కదా అని నౌకర్ బదులుచెప్పాడు. బాలునికంటే విలువైనవి ఏమీ లేదు. ముందు అతన్ని రక్షించు అని శేఠు అజ్ఞాపించాడు.

చెప్పేభావం ఈవిధంగా మానవుడు ఆత్మోద్ధరణకై జాగృతి కలిగివుండలేదు. తెలుసుకునేదాన్నే విస్మరించాడు. సృష్టికర్త మధ్యలో లేనిచో సృష్టికి ఏమీ విలువవుండదు. ఈ విషయమే మన జీవితంలో సంభవించినచో అంతా వ్యర్థమే. ఏ ప్రభుని గుణగానం చేస్తున్నావో అతన్ని తెలుసుకుని చేయండి అని సంతుజనులు చెపుతున్నారు. దీని ఎఱుకలేనిచో ఉద్ధరణ అసంభవము. మానవుడు సత్యానికి దూరమౌతూ కర్మకాండలలోనే ఇరుక్కున్నాడు.

సత్సంగ్ సభలో విఖ్యాతసజ్జనులు కూడా ఉపస్థితులై వుండిరి. ముఖ్యంగా స్థానిక శాసనసభ్యుడు శ్రీరామకృష్ణబాబు, సద్గురు బాబాగారిని అభినందించారు. వారి ఉపన్యాసంలో సద్గురువు ప్రసాదిస్తున్న సందేశం మానవప్రేమ, సేవలు ఈనాడు సమాజానికెంతో అవసరమని కొనియాడారు. చివరగా స్థానిక ప్రముఖులు శ్రీగోపీమీర్‌పురిగారు కృతజ్ఞతలను వ్యక్తపరిచారు.

మరునటిరోజు 10 ఫిబ్రవరి నాడు ఒరిస్సా రాజధానియైన భువనేశ్వరి వైపు యాత్ర చేస్తూ రాత్రి విశ్రమించారు. దారిలో ఇచ్ఛాపురం, శ్రీకాకుళం మరియు చిల్కాలో కూడా సద్గురు భక్తులకు దర్శనమిచ్చి దీవించారు.

సద్గురు సుభాషితములు

– పువ్వుల జగన్నాధస్వామి,చోడవరం, విశాఖపట్నం

1. మానవదేహము సుందరమైన మ్యూజిక్ బాక్స్ వంటిది. మానవుని సుఖదుఃఖాలను రకరకాల గీతాలు, సంగీతాలుగా వెలువరిస్తుంది. జీవన విధానంలో పెనుమార్పులు సృష్టించగలిగే మహా యంత్రం మానవుని మెదడు. దీనిని మించిన సంపద మరొకటి లేదు. భగవంతుడు దీనిలో ఎంతో ఆలోచనాశక్తిని, తెలివితేటలను పొందు పరిచాడు. జ్ఞాని తన మృదు మధుర నడవడికను మన సద్గురువు ప్రసాదించిన పంచప్రమాణ ములను ఒరవడిగా నిలుపు కుంటూ వడివడిగా ముందుకు అడుగు లేస్తూ, తన ఆలోచనలను, తెలివితేటలను ఆధ్యాత్మికత దిశగా మళ్ళించి తన అభీష్టాన్ని నెరవేర్చుకోవాలి. మరుజన్మలేకుండా ముక్తిని పొందాలి.

   అజ్ఞాని కామ, క్రోధ, మోహ, లోభ, మద, మాత్సర్యం అనే అరిషడ్వర్గాలను జయించలేక అందులోనే బందీగా వుండుట వలన ఈ ''మ్యూజిక్ బాక్స్‌ను'' ''మ్యాజిక్ బాక్స్''గా ఊహించుకంటూ ఉన్నది లేనట్లుగా, లేనిది ఉన్నట్లుగా భావించి అశాంతి అనే మురికి కూపంలో కూరుకుపోతూ భగవంతునికి చేరువ కాలేడు జన్మరాహిత్యాన్ని పొందలేడు.

2. మనం ఏదైతే పొందుటకు అర్హులమో అది తప్పకుండా మనం పొందుతాం. మనకు కలిగే కోర్కెలన్నీ సఫలం కావాలనుకునే ఫలం దొరకాలి అంటే అది అసాధ్యం. కాబట్టి జ్ఞాని ఎల్లప్పుడూ, ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఏమాత్రం ఒత్తిడి, (టెన్షన్) దరికి చేరకుండా మనశ్శాంతికి దూరం కాకుండా ప్రశాంతత నీడలో, సద్గురువు అడుగు జాడల్లో నడిచి తన అమూల్యమైన ఆశయం నెరవేరుటకు వీలుగా ప్రమాణమల ఆచరణపై దృఢచిత్తం (అటెన్షన్) చూపగల్గాలి.

3. సత్యము నిత్యం సత్యమే. అసత్యం ఎల్లప్పుడూ అసత్యమే. అసత్యాన్ని సత్యంలా చిత్రీకరిస్తూ ఎంత నమ్మబలికినా మానవులు నమ్ముదురేమో గానీ భగవంతుడు పెట్టే అంతిమపరీక్షలో అసత్యమునకు అపజయం తప్పదు., ''సత్యం– బంగారం''. ''అసత్యం – రోలుగోల్డు'' కాబట్టి సత్యం ''ఆత్మతో కూడుకున్న దేహం''. అసత్యం ''ఆత్మ తప్పుకున్న దేహం''. అనే నిజాన్ని జ్ఞాని ఎల్లవేళలా గ్రహించ గలగాలి.

4. సద్గురువు జ్ఞానదాత. ఆధ్యాత్మిక విషయ ప్రదాత. ఈ సత్యాన్ని మనమెల్లరమూ గుర్తెరిగి, ఇసుమంతైనా నిర్లక్ష్యానికి తావివ్వక, మన లక్ష్యానికి చేరువ కావటానికి మనకడశ్వాసవరకు ధ్యాస మరల కుండా మరువకుండా నిశ్చలతత్వంతో జన్మ రాహిత్యం పొందాలి. నిరాకారునిలో ఐక్యమవ్వాలి.

మనమందరము ఒక ముఖ్యవిషయమును గ్రహించాలి. పరమాత్ముడు మన పైన, మన ప్రవర్తనపైన కినుక వహించి కోపగించుకున్న ఎడల మనస్థితిని, పరిస్థితిని, దుస్థితిని సద్గురువునకు తెలియచేసుకుని సాంత్వన పొందే వీలున్నది. కానీ సద్గురువే మనపై కోపగించుకున్న ఎడల మన బాధను అర్థం చేసుకొనుటకు ఇంక ఎవరూ లేరు అన్న నగ్నసత్యాన్ని జ్ఞాని గ్రహించ గలగాలి.

5. మనం సద్గురువు జ్ఞానాన్ని స్వీకరించినపుడు గురువు బోధించిన పంచప్రమాణాలను ఆచరణ చేస్తామని ఎంత దృఢంగా చెస్తామో (Say), ఆచరణలోనూ ఎన్ని అడ్డంకులు ఎదురైననూ, ఎంత మాయ కమ్మిననూ, ఇతర విషయములు ప్రలోభ పరిచిననూ, వాటిని దృఢదీక్షతో ఎదుర్కొని ప్రమాణములను ఆచరిస్తూ నిలబడితే (stay) నిరాకార తత్త్వముతో మోక్షమార్గమును చేరుకుని ముక్తిని పొందుతారు.

భక్తిగీతము

– ఈశ్వరి, తెనాలి

తియతియ్యని తేనెల మాటలతో... (అనే పాట వరుస)

పల్లవి హరదేవుని ఛత్రపు – ఛాయలలో ఉన్నాము మనమందరం హాయిగానూ
అజ్ఞానపు చీకటి – తొలగించే వెలుగిచ్చేది ఒకటేనులే – జ్ఞానమేలే ॥ హరదేవుని॥

చరణం సేవాభావం నేర్పాడూ – శాంతి సహనం – ఇచ్చాడూ
అందరిలోనూ – ఆత్మ స్వరూపం ఒకటేనంటూ – చాటాడు ॥2॥ ॥ హరదేవుని॥

చరణం హింసామార్గం – వలదంటూ ప్రేమకు పీఠం – వేశాడూ
క్షమాగుణం – త్యాగమ్ములనే దైవగుణమ్ములు – నింపాడూ ॥2॥ ॥ హరదేవుని॥

చరణం జ్ఞానమార్గమే – శ్రేష్ఠమనీ సత్యపథంలో – నిలిపాడూ
బ్రహ్మజ్ఞానా నందమునిచ్చే మహాపురుషునిగ – మార్చాడు ॥2॥ ॥ హరదేవుని॥

చరణం ద్వైతభావనా – విడువమనీ అద్వైతమ్మును – తెలిపాడూ
ఆత్మకల్యాణం – ఒనరించే ముక్తికి మార్గం – చూపాడూ ॥2॥ ॥ హరదేవుని॥

దాస హృదయ నివేదన

– సురేష్, యానం

84 లక్షల జీవరాసులు కల్గిన ఈ జగత్తునందు ఎన్నెన్నో యోనులనుండి పరిభ్రమించిన ఈ జీవిపై ఇప్పటికి కరుణ కలిగిందా తండ్రి. ముక్తిపదంవైపు మరల్చి, ఋణానుబంధం విముక్తి చేసిన దయామయ ఓ గురుదేవ హరదేవ!!

ఈ భువన భాండంబు అంతా నిండి, కనులముందు ఉండి ఈ సకల చరాచర జగత్తుకు దేవుడు, ఆదిదేవుడు, నాశరహితుడు అయిన ఈ నిరాకారున్ని నీ చేతుల సూచనతో ఈ దాసుని కనువిప్పు కలిగించిన సద్గురుదేవ!!

నా ఈ జ్ఞాన జన్మకు తల్లి, తండ్రి, దైవం అన్ని కలిపి గురురూపంలో దర్శనమిచ్చి మరొక మురికి కూపంలోకి వెళ్ళకుండా పాపపరిహారార్థం, సత్సంగ్, సేవ, స్మరణ, సూచనతో సకల కర్మలను పంచప్రమాణాలతో యిమిడింపజేసి నీ దయార్ద్ర హృదయంతో మమ్ములను అక్కున చేర్చుకున్నావా తండ్రి. ఈ భువిపై ఉన్న మానవాళిని ఉద్ధరించడానికి నీవు చేసే ప్రతి క్రియ. ప్రతిశబ్దం యొక్క ప్రతిఫలమే ఈ ఆనందానికి కారణం తండ్రి.

నీ పాదం వీడి, ఈ స్వర్గదామం తలుపు తెరుచుకుని బయటకు వెళ్ళి మనలేము తండ్రి. నీ చరణామృతంతో పునీతులమవుతుంటే మళ్ళీ పాపం అనే క్రియకు తావులేదు ఓ గురుదేవ!

నీవు ఇచ్చిన ఈ తారక మంత్రం

"తూహీ నిరంకార్, మై తేరీ శరణ్‌హాc మైనూ భక్షులో" అని జపిస్తూ సత్యమైన, నిత్యమైన ఈ నిరాకార్ భగవాన్‌లో మమేకం అవగాహన శక్తి ప్రసాదించు తండ్రి, నీ పాద పద్మాల కదలికలో కలిగే సుగంధపు గాలి పిల్ల తెమ్మరలో ఈ శ్వాస కలిసిపోయేలా ఈ దాసుని కరుణించు తండ్రి.

నా శిక్షకుడు నాకు నేర్పిన ఈ అక్షర మాలికలతో నిన్ను కీర్తింపశక్యమా ఓ గురుదేవ! సనాతనమైన ఈ ఆచార వ్యవహారాలకు సూది మొనంతైనా భంగం కలిగించని నీ ప్రవర్తన కొనియాడ శక్యమా! నీడలో ఈ దాసులను ప్రోత్సహిస్తూ నీ విశ్వరూపం వీక్షిస్తుంటే, నీపై మాకున్న నమ్మకం సర్వాంతర్యామివైన నీవు ఎరుగనిదా విశ్వకర్మ ఓ గురుదేవా!

సకల గుణాభిరాముడు సకల కళలలోను ఆరితేరిన వాడు, ఈ మానవాళిని మనుష్యులుగా తీర్చిదిద్ది, జగతిని ఉద్ధరించడానికి వచ్చిన ఓ సూర్యచంద్రా! నీకు అత్యంత ప్రియులైన ప్రేమ స్వరూపులైన ఈ భక్తుల సేవలు చేయ సద్గతి ప్రసాదించమని ఈ దాస హృదయ నివేదన!!

సమర్పణ భావంతో గురువు దగ్గర శిష్యరికం వస్తుంది. ఆచరణ, అర్పణతో గురువుకి ప్రచార సాధకుడు అవుతాడు.

సూక్తులు

ఆర్. రామసీత, కోలమూరు

1. మొదట నీలోపల శాంతిని నిలుపు, తర్వాత నీవు ఇతరు శాంతి కొరకు ప్రేరణ ఇవ్వగలవు.
2. సమయాన్ని వృధా చేస్తే గోరుతో కోయాల్సినవి గొడ్డలితో నరకవలసి వస్తుంది.
3. అహింసతో ప్రపంచమంతటా శాంతిస్థాపన జరుగును.
4. గురువు ఆదేశముతో జీవితము సఫలమగును.
5. ప్రజలు గురువుని నమ్ముతారు, కాని గురువు మాటని నమ్మరు, వారి దుఃఖాలకు కారణము అదే.
6. మనిషి తన దుఃఖానికి బాధపడడు, ఇతరుల సుఖాన్ని గురించి బాధపడును.
7. సంతోషమే అన్నిటికన్నా గొప్ప సుఖము, దానికి మించి సంసారములో మరొకటి లేదు.
8. చెడును కోరుట, అన్నిటికన్నా పెద్దపాపము.
9. మనవత్వము యొక్క మరో పేరు ప్రేమ.
10. అహింస అన్నిటికన్నా గొప్ప ధర్మము.
11. అన్ని పనులు వదులుకొని, సాంగత్యానికి వెళ్ళాలి, మనకు మరణం వచ్చినప్పుడు ఇన్ని పనులున్నాయని చెబితే మరణం ఆగదు, సత్సంగానికి వెళ్ళటానికి మరణించామనుకొని, తప్పకుండా వెళ్ళాలి.
12. బయట నుంచి వచ్చేది అజ్ఞానము, అంతర్ముఖంగా తెలుసుకునేదే జ్ఞానము.
13. నేను, నాది, అనేది రెండు విషపు కోరలు. వాటిని పెకిలించినపుడే, మనిషి సంత్ మహాత్ముడవుతాడు.
14. రోగము వచ్చినప్పుడే మందు అవసరము అట్లే అశాంతి కల్గినప్పుడే ఎక్కువగా నామస్మరణం అవసరము.
15. విషయవాసనలనే విషజ్వరంతో పీడింపబడేవారు, దివ్యత్వముయొక్క మాధుర్యాన్ని గ్రహించలేరు.
16. తన లోపమును ఒప్పుకొనుట, పరులలోపముపై దృష్టిపోనీయకుండుట సాధనకు గొప్ప సహాయగుణము.
17. వైరాగ్యమనగా, రాగద్వేషరహితముగా, ఇష్టానిష్ట భావములు లేక, సమభావముతో మెలగుటయే.
18. సర్వకర్మలను ఫలాపేక్షరహితముగా, భగవదర్పితము చేసిన అదే నిజమైన శరణాగతి.
19. కర్మామార్గమే ప్రమిద, భక్తిమార్గము తైలము, యోగమార్గము పత్తి, జ్ఞానమే దాని జ్యోతి.
20. శక్తికి మించిన పనిచేయుట అహంకారము.
21. శక్తికంటే తక్కువ చేయుట సోమరితనము.
22. చేపనీటి యందే సురక్షితముగా జీవించగలదు, అట్లే స్వస్థానమగు ఆత్మ యందే మనస్సుకు శాంతి లభిస్తుంది.
23. అమితంగా కాయలు కాస్తే చెట్టుకొమ్మలు వంగినట్లు, మన స్థాయి పెరిగే కొద్దీ అహంకారము తగ్గించుకోవాలి.

భక్తిగీతం

నీ స్మరణే వుండాలి

– కె. గోపాలకృష్ణ

తేరా హి సుమిరన్ హో, తేరా హి సుమిరన్ హో ... (అనే పాట వరుస)

పల్లవి నీ స్మరణే వుండాలి.... నీ స్మరణే వుండాలి
దుఃఖంలో కృంగక, సుఖంలో పొంగక ఒకే రీతిగా జీవించాలి.. ॥నీ స్మరణే వుండాలి॥

1. నీవే రక్షింతువు ... నీవే శిక్షింతువు
జననం – మరణం నీ సంకేతం
క్షణం క్షణం నీమేలు మరువొద్దు మనసు
నీలోనే నిలిచుండాలి. ॥నీ స్మరణే వుండాలి॥

2. ఓహో గురువా ప్రేమనిస్తున్నావు
నీవలె ఎవరు నేర్పించగలరు
ఏభక్తునికైనా బాధ కలిగితె
పరులకు బాధనిపించేను ॥నీ స్మరణే వుండాలి॥

3. సత్య ప్రచారం ఎవరు చేయుదురో
దీర్ఘాయుషు వుండాలి ఆ భక్తులకు
ధనిక సుఖముండాలి, మనశ్శాంతుండాలి
వ్యాధిలేని తనువుండాలి ॥నీ స్మరణే వుండాలి॥

4. ఈ జగతి లోన యాత్రికులందరు
బంధుత్వ దారం తెగును చివరకు
మన ప్రేమ మాత్రం తెగరాదు ఎపుడూ
అట్టి బంధన ముండాలి ॥నీ స్మరణే వుండాలి॥

లఘు కథ

(హంస్తీ దునియా నుండి మార్చి 2011 నుంచి)
– కిశోర్ దేనియల్

ఒక అడవిలో ఒక ఆడపులి వుండేది. దానికి ప్రసవ సమయం ఆసన్నమైంది ఒకసారి అది జంతువులను వేటాడటానికి అడవి నుంచి బయటకు వచ్చింది. దూరంగా ఒక గొఱ్ఱెలమంద ఆకులను తింటుండగా చూసింది. పులి పరిగెత్తి గొఱ్ఱెలగుంపుపై దూకింది. దైవేచ్ఛ వలన అది ప్రమాదానికి గూరై చనిపోతూ ఒక పులిపిల్లకి జన్మనిచ్చింది. ఆ పులిపిల్ల గొఱ్ఱెలతోనే వుంటూ వాటి పాలు తాగుతూ వాటిలోనే పెరగసాగింది. గొఱ్ఱెలవలె తిరుగుతూ, పలకటం ప్రారంభించింది. కొంతకాలం తర్వాత అది పూర్తిగ బలంగా ఎదుగుతూ తనకు తాను గొఱ్ఱె అని అనుకోసాగింది.

రోజులు గడిచిపోతున్నాయి. ఒకరోజు ఒక పులి తన ఆహారం కొరకై అక్కడికి వెళ్ళింది. ఆ గొఱ్ఱెల మందలో ఒక పులివుండటం చూసింది. అది కూడా గొఱ్ఱెల వలె భయపడి పారిపోతుంది. అడవి పులి దాన్ని నీవు గొఱ్ఱెవు కాదు పులివని వివరించబోయింది. అప్పుడు గొఱ్ఱెల గుంపు భయపడి పారిపోతుండగా వాటితోపాటు పులిపిల్ల పరిగెత్తింది. అడవి పులి పరిగెత్తి దాన్ని సమీపించి ఓ పులి నీవు గొఱ్ఱెలతో వుంటూ నీ నిజస్వరూపాన్ని, నీ గుర్తింపును మరిచావు. నీవు గొఱ్ఱెవు కావు. నీవు నావలె పులివి అని చెప్పింది.

గొఱ్ఱెపులి ఇలా అన్నది – నీవు అబద్ధం చెపుతున్నావు. నేను గొఱ్ఱెని. పులిని ఎలా అవుతాను? నేను గొఱ్ఱెల లోనే పెరిగి పెద్దగా అయ్యాను. గొఱ్ఱెల సంతానాన్ని.

అడవి పులి ఇలా అన్నది – నీవు గొఱ్ఱెవి కావు. పులి సంతానానివి. యథార్థంగా నీవు పులివి. నీవు గుర్తుపట్టడానికి ఇప్పుడే చూపిస్తాను. నా వెంట నడువు.

అప్పుడు అడవి పులి, గొఱ్ఱెపులిని ఒక సరోవరం ఒడ్డుకు తీసుకువెళ్ళి ఇలా చెప్పింది. చూడు నీ ప్రతిబింబాన్ని మరియు నా ప్రతిబింబాన్ని చూడు. ఒకే మాదిరిగా వున్నాము.

గొఱ్ఱెపులి ఆ రెండు ప్రతిబింబాలను పోల్చుకుంది అది ఒకసారి తనది మరియు అడవి పులి ప్రతి బింబాన్ని శ్రద్ధగా చూసింది. ఇద్దరి ఆకృతులు ఒకే మాదిరిగా వున్నాయి. అడవి పులి మాట నిజమని అనిపించింది.

అప్పుడు అడవి పులి గర్జించింది. గొఱ్ఱె పులి ఉత్సాహంతో గర్జించింది. తన వాస్తవికతను గుర్తించింది.

మనం కూడా మన నిజస్వరూపాన్ని గుర్తించాలి. మనము ప్రభు పరమాత్ముని సంతానము. మనము ఈ పరమాత్మను తెలుసుకోవాలి. ఇతని శక్తిని అనుభవంతో తెలుసుకోవాలి. మనకు మనం బలవంతులం కావాలి.

అనువాదం – జి.కె.

స్మృతి - బాబా గురుబచన్ సింగ్‌జీ

నేను నీకు తోడుగా వున్నాను

- జె.ఎన్. తివారీ, (మొహిలీ)



సద్గురు బాబా గురుబచన్‌సింగ్‌జీ మహారాజ్‌గారి జ్ఞాపకాలు దాసుని హృదయంలో ఇంకా తాజాగానే వున్నాయి. జ్ఞానం పొందక ముందు దాసుడు పూజాపఠనం ఎక్కువ చేసేవాడు. సద్గురుని కృపవల్ల ఒక మహాత్ముడితో పరిచయం అయింది. సత్ సాంగత్యానికి తీసుకెళ్ళేవాడు గురుకృప నిరంతరం ఉండేది. గతించిన విషయాలు తలచుకుని నేడు చాలా సంతోషం కలుగుతుంది. 1977 నాటి విషయం. దాసుడు ఆఫీస్ నుంచి ఇంటికి వచ్చి పడుకోగానే నిద్ర వచ్చింది. స్వప్నంలో ఒక శ్వేతవస్త్ర ధారి నా సమీపాన వచ్చి నిలిచాడు. అతను చేయి పైకెత్తి ఇలా అన్నాడు. 'పుత్రా భయపడకుము నేను నీకు తోడుగా ఉన్నానని ఈ పిలుపు వినగానే దాసుని నిద్రపోయింది దీని తాత్పర్యం ఏమిటని దాసుడు ఆలోచించసాగాడు? ఒక దివ్యశక్తినాతో వున్నదని విశ్వాసం కలిగింది.

ఈ సంఘటన జరిగిన ఎనిమిది నెలల తరువాత దాసునికి ఒక సజ్జనునితో పరిచయం ఏర్పడ్డది. నాతో స్నేహం చేయాలని, అభిలషించేవాడు. కాని నేను అతనికి దూరంగా వుండేవాడిని. ఒకరోజు మీరు భక్తులు అని నన్ను సంబోధించాడు. భగవంతుని దృఢంగా నమ్మేవారు. రోజూ పూజాపఠనం చేస్తున్నారు. ఇందులో సందేహం లేదని దాసుడు వెంటనే పలికాడు. నేను ప్రాతఃసంధ్య పరమాత్ముని జపిస్తుంటాను. దీన్ని నేను గట్టిగా నమ్ముతాను. నేను హిందూ ధర్మగ్రంథాన్ని చదివాను. నేను చెప్పినవి విని అతడు ఇది చాలా మంచి విషయం. మీరు ఎప్పుడైనా పరమాత్మను చూసారా? అని ప్రశ్నించాడు. మీరు ఇతన్ని ఎరుగుదురా? కేవలం నమ్ముతారా అతను ఇలా అడగ్గానే దాసుడు క్రోధితుడై దేవుడిని చూసే విషయం ఎందుకు చెప్తున్నారు? పరమాత్ముని నేటివరకు ఎవరూ చూడలేదు. పరమాత్మా అదృశ్యుడు, అగోచరుడు, కనిపించనివాడు, అలఖ్ నిరంజన్, నిర్గుణుడు, నిరాకారుడు, నాశరహితుడు, అతన్ని గొప్ప గొప్ప మునీశ్వరులు కూడా చూడశక్యము కాలేదు. అతనికి ఆది-అంతము లేదు. కొంచెం ఆగి దాసుడు చెప్పసాగాడు. భక్తి చెయ్యటం అంత సులభం కాదు. పిల్లల ఆట కాదు. ఆ సజ్జనుడు వింటూ వున్నాడు.

చివరికి అతను ఇలా అన్నాడు. నేను ఈశ్వరుని చూసే విషయం నేను ఇతన్ని చూస్తూనే వున్నాను. ఇతను ప్రతి క్షణం నాకు తోడై వున్నాడు. ఆ సజ్జనుడు అలా

చెపుతూనే పరమాత్మను చూపగలుగుతాను. ఈశ్వర ప్రాప్తికై ప్రథమంగా సత్‌సంగం అవసరము. మొదట సత్‌సంగపు ఆనందాన్ని పొందండి. సత్‌సంగము చేస్తే మనోమస్తిష్కాలు అనుకూలంగా వుంటాయి. మన ఇక్కడి సెక్టర్-15డి (చండీఘర్)లో సత్‌సంగభవనమున్నది. అందులో ప్రతి ఆదివారం సత్‌సంగం జరుగుతుంది. మీరు అక్కడకు రండి కొన్నిరోజులు సత్‌సంగం చేయండి. తరువాత మీకు పరమాత్ముని జ్ఞానం లభిస్తుంది. దాసుడు అతని మాటలకు అంగీకరించాడు.

ఆ మహాత్ముడు ప్రతి ఆదివారం 3 సార్లు ఉదయం, సాయంత్రం మాఇంటికి సైకిల్‌పైన నన్ను సత్సంగానికి తీసుకువెళ్ళేవాడు. దాసుని దృష్టి స్టేజిపైన ఉన్న ఫోటోపై పడింది. ఈ ఫోటో మన సద్గురువు బాబా గురుబచన్‌సింగ్‌జీ మహారాజ్‌గారిది అని చెప్పాడు. దాసుడు తదేకంగా ఆ ఫోటోని చూడసాగాడు. 7-8 నెలల క్రితం స్వప్నంలో కనిపించి పుత్రా భయపడకు నేను నీతోడుగా వున్నానని చెప్పిన దివ్యపురుషుని చిత్రమిది. దాసుడు పదేపదే ఆ చిత్రాన్నే చూస్తూ పులకించుచూ 3 సాంగత్యాల చేశాను మరుసటిరోజు సత్‌సాంగత్యం తరువాత ఆ మహాత్ముడు అన్నాడు. సోదరా ఈ రోజు మీరు జ్ఞానం పొంది ప్రభు పరమాత్ముని దర్శించాలి. దాసుడు వెంటనే సరే అన్నాడు. జ్ఞానకక్షలోకి వెళ్ళాడు. అక్కడ మొదట ఐదు ప్రమాణాలు గురించి తెలిపి, పిదప తొమ్మిది ప్రకృతి తత్వాలగురించి తెలిపారు. తరువాత ఇప్పుడు ఏకాగ్రచిత్తంతో ఉండండి, పరమాత్మను చూపించబోతున్నాను అని అన్నాడు.

దాసుని మనసులో భావం కలిగింది. నేను చదివిన విన్న ప్రకారం పరమాత్ముని చూపితే, సరేసరి. లేనిచో ఇక సత్సంగం చేయను అని సంకల్పించాను. ఆ మహాత్ముడు నిరాకార పరమాత్ముని సంకేతం చేసి ఇలా చెప్పాడు. చూడు నిరంకార ప్రభువు ఇతనికి ఆది-అంతంలేదు. ఇతడు అజరుడు - అమరుడు, నిర్గుణ - నిరాకారుడు సర్వవ్యాపకుడు. అణువణు వునా వున్నాడు. దాసుడు సంభ్రమాశ్చర్య చకితుడనయ్యాను. ఎంతో జీవితాన్ని వృధా చేసుకున్నాని పశ్చాత్తాపం చెందాను. జ్ఞానం పొంది ఇంటికివెళ్ళి ధర్మగ్రంథాలన్ని తిరగేశాను. అన్నింటిలో నిరాకార పరమాత్ముని గురించే వర్ణించబడింది. నేను నీతోనే వున్నానని అన్న శక్తి ఇప్పుడు అర్థం అయ్యింది ఈ సద్గురువు నిరాకార రూపంగా మనకు తోడుగా నీడగా వున్నాడు. ఇతన్ని తెలుసుకొని స్మరించాలి. సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారి బోధనలను జీవితంలో ఆచరించుట ఆవశ్యకము. విధేయ సేవకునిగా నిలిచి జీవితం గడపాలి. సద్గురుని సందేశాలను అందరి వరకూ చేరవేసే బుద్ధి శక్తి కోరాలి. లోకులందరూ సుఖంగా వుండాలి. అందరి మేలు జరగాలి.

అనువాదం - జి.కె.

శ్రీ సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్

వారి సమక్షంలో ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరం సంత్‌సమాగపు ఆనంద ఉత్సవాలు

-కె.సుశీల, భీమవరం

శ్రీ సద్గురు యుగద్రష్ట బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు పరమపూజ్య మమతామయి పూజ్య మాతాజీ గారు 7-2-2011 రాత్రి 11 గంటలకు చెన్నై నుండి వచ్చారు. సద్గురువుకు చిన్న పిల్లలందరూ వెల్‌కమ్ (WELCOME) అనే సింబల్‌తో స్వాగత మిచ్చారు. మిగతావారు ఒకే రకమైన యూనిఫామ్‌తో దీపాలతో స్వాగతమిచ్చారు. అనేకరకాల భంగిమలతో పాటలతో నృత్యాలతో స్వాగతం సద్గురువుకి పలికారు. మన సద్గురువు శిష్యునికి అందమైన శిక్షణనిస్తున్నారు. ఒకే కుటుంబం యొక్క విశాలపరివారంలో సభ్యులుగా ఉన్నట్లు ప్రతీ ఒక్కరికీ భావన కల్గించారు. ఆయన చత్రఛాయలో పిల్లలు, పెద్దలు, స్త్రీలు పురుషులు అన్న భావన లేకుండా రాత్రింబవళ్ళు వారింట్లోనే తిరుగు చున్నట్లు మానవుని మానవునితో కల్సి ప్రేమ మరియు మాధుర్యాన్ని ఎల్లవేళలా ప్రవహింపచేసి ప్రతీ హృదయపు లోతు తను నివాసమేర్పరుచుకున్నారు. వీరి దివ్య దర్శనంతో భక్తుల హృదయాలు ఆనందంతో ఉప్పొంగి స్వాగతం పలకటానికి అందరూ ఎదురు చూస్తున్న కార్యక్రమమే సద్గురు దివ్యదర్శనము. ఈ దర్శనముతో భక్తులు జై జై ధ్వనులతో వీనులకు మనస్సుకు విందుగా జరిగింది. బాబాజీ ఎంతో దూరం నుండి వచ్చినా భక్తులందరినీ చూసి అందరికీ చిరునవ్వుతో ఆశీర్వ దించారు. గంటసేపు నిలబడిన సద్గురువుని చూసిన శిష్యులమైన మా అందరికీ ఆనందం ఉవ్వెత్తున ఎగిసి కళ్ళవెంట ఆనంద బాష్పాలు బయటకు రాసాగినవి. గురుశిష్య సంబంధం చాలా లోతైనది. అపురూపమైనది. వారి చిరునవ్వు చూసి భక్తులు అందరూ మైమరిచి నాట్యం ద్వారా, గానం ద్వారా వ్యక్తం చేసారు. భక్తుల ప్రేమకు పారాకాష్ఠ. ఈ అనుభూతి అనంతమైన సముద్ర తరంగాలకు ఆదికాని అంతం కానీ ఎవరు నియమించ లేరు. అది గురుకృప. ఆయన అపారమైన లీలకు ఆది అంతములేని అనుభూతి. ఎక్కడ భగవత్ ప్రేమ అనుభవించినా అది పరిశుద్ధమై, పవిత్రమై ప్రకాశిస్తుంది. ఈ దాసి ఈ సన్నివేశం తల్చుకుంటే మనస్సు పులకిత మౌతున్నది. సంత్ మహాత్ములందరిపై ప్రేమ వర్షం కురిపించారు. సద్గురు చిరునవ్వు దాసకోటికి పన్నీటిజల్లు

108 అవతారవాణి

గురుదర్శన ఫలమత్యుత్తమము
మనస్సు చేయును పవిత్రము
గురుచరణముల ధూళిని పొంది
మనస్సు మారును నిర్మలము
గురువచనములు విన్నవారిని
వీనుల కానందం కలుగు
హృదయంతరములు తరిగిపోవును
మనస్సుకు శాంతికలుగు
అనంతం గురుదేవుని మహిమ
వాఖ్యాన మెవరూ చేయలేరు.
అవతారుని మాటిది గురువే తలచినదీన్నెవరైనా కనగలరు.

శ్రీ సద్గురు బాబాజీ ఫిబ్రవరి 8.2.2011న ఉదయం 11 గం॥ల నుండి 3 గం॥ల వరకు పీఠంపై ఆసీనులై విశ్వ రూపదర్శనమిచ్చారు. అందరి పాద నమస్కారాలు స్వీకరించి ఆదరింపచేసారు. బాబాజీ ప్రసాదించిన బ్రహ్మజ్ఞానం విశ్వశాంతి సౌభ్రాతృత్వము, ఐకమత్యము, శాంతియుత సహజీవనము, మానవత్వం ప్రేమ, మానవసేవ, సర్వమానవ సమానత్వం, అహింస మరియు విశ్వబంధుత్వం ఫలితాన్ని ఆశించకుండా సేవ చేయాలని, శివుడు జీవుడు ఒక్కడే వేరుగా లేరని సత్య సందేశాన్నిచ్చారు.

ఈవిధమైన ఆనందమయ వేడుకని ఉత్సాహంతో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు. ఈ సమాగమునకు సద్గురువుని దర్శించటానికి మహారాష్ట్ర, చెన్నై, చికాగో, ఇంగ్లాండ్, కర్నాటక, హైద్రాబాద్,

సూర్యాపేట, ధర్మపురి, కరీంనగర్, మోర్తాండ్, నిజామాబాద్, తాడేపల్లి గూడేం, కాకినాడ, తణుకు చుట్టుప్రక్కల గ్రామాలనుండి భక్తులు తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో సేవాదళం, నిరంకారీ భక్తులు, ముఖ్యులు ప్రసాద్‌గారు అందర్నీ ప్రేమపూర్వకంగా నిష్కామంగా దేవుని కల్యాణం అని అర్పణ భావంతో చెప్పారు. ఆ శక్తి కూడా సద్గురువు ఇచ్చినదే అన్నారు.

బాబాజీ పూజ్యమాతాజీ గురుపీఠంపై కూర్చుని అందరికి ఆశీర్వచనలు ఇచ్చారు. దక్షిణ భారత జోనల్ యిన్‌చార్జ్ దేవరాజ్ బజాజ్‌గారు, స్నేహ సోదరిగా వెలుగొందుచున్న ఆంధ్రప్రదేశ్ జోనల్ ఇన్‌చార్జ్ శ్రీమతి పూజ్య మోహినీ బెహన్‌జీగారు రాజేశ్‌జీ తదితర భక్తులు, సేవాదళ భక్తులు హైదరాబాద్ నుండి వచ్చారు.

గురుదేవుని ప్రవచనంలో పరమాత్మ అనుభూతి పొందిన దివ్యగుణాలు, ప్రేమ, దయ, స్నేహంతో కూడి సుందరంగా వుండాలి. ప్రభువు మానవుడ్ని సర్వజీవుల కన్నా శ్రేష్ఠుని చేసారు. కారణం అన్యజీవరాసులలో లేని ఆలోచించే గ్రహించే శక్తిని, వివేకాన్నిచ్చాడన్నారు ప్రభాకర్‌రెడ్డిగారు ఈ కార్యక్రమాన్ని నడిపించారు.

సమాగంలో వక్తలు, గాయకులు తమ మధుర భావాలు మరియు గీతాల ద్వారా మిషన్ యొక్క సందేశాన్ని వెల్లడిచేసారు. ప్రతీ ఒక్కరూ బాబాగారి ఫోటోలు, పుస్తకాలు అధికసంఖ్యలో కొనుక్కున్నారు.

విశ్వమంతటా నలుమూలలా సద్గురు సర్వ మానవాళికి ప్రేమగూర్చి బోధిస్తున్నారు. సంత్‌నిరంకారీ మిషన్‌తో అనేకమంది ఈ సమాగంలో ప్రేమకు సజీవ సాక్ష్యాలు. ప్రేమ మొలకలు ప్రపంచంలో ఎక్కడ ఏ తోటలో లభించవు. ఏ బజారులో దొరకదు. సామాన్యుడైనా, రాజైనా సద్గురువైన చరణాలలోనికి వచ్చి అహంకారాన్ని త్యజించితే ప్రేమ ఉదయిస్తుంది. ప్రేమ వలన ఆనందం వస్తుంది. వసంతకాలం చెట్లు చిగు రించినట్లు, మేఘాలు కమ్మినప్పుడు, మయూరి నాట్య మాడినట్లు గురుదేవుని దర్శించినక్షణంలో శిష్యులందరూ పరవశులైనారు. సద్గురుప్రేమ అన్నింటికన్నా గొప్ప శక్తి మన అంతరంగంలో దివ్యానుభూతి, మలిచిన భావనలు నింపేది సద్గురువే. ఎదుటివారిలో దివ్యత్వం కలిగించాలంటే మనలో సాధు స్వభావం నిండి వుండాలి. వారిలో వెలుగే దివ్యతేజస్సు మనలో సైలంట్‌గా జరుగుతుంది. గాలిని ఎలా ప్రయత్నంగా పీల్చుకుంటున్నామో అలాగే వారి ముఖారవింద వర్చస్సు మనలో ఆనందానుభూతితో స్పందన కల్గిస్తుంది.

దివ్యచక్షువులు ప్రసాదించారు సద్గురు మనకు వారికళ్ళలో దయాపూరితమైన కరుణ. దేహభ్రాంతిని విడిచి ఆత్మసత్యమన్న భావనతో శబ్దం నుండి లోపల నిశ్శబ్దానికి చేరి సత్యమైన జ్ఞానంలో లీనం చేసేది సద్గురువే. సత్యమైన జ్ఞానాన్ని హృదయం శివంగా మార్చుకుని సుందరమైన భావాలు నింపుకున్నాం. ఇదే సత్యం, శివం, సుందరం.

గ్రౌండ్ బయట నుండి కూడా కొంతమంది చూసి దేవలయంలో దగ్గర ఆగి ఎలా నమస్కరించు కుంటారో, అలా ఆ దివ్యదర్శనంతో అందరూ ఆశ్చర్యచకితులై ఆనందించారు.

ఈ సమాగం భక్తిప్రవాహం, జ్ఞానప్రవాహం, ప్రేమ ప్రవాహం, అందరి హృదయాలలో ఆనందం వెల్లివిరిసింది. ఈ భవ్య సమాగమునకు అందరూ తనువు, మనస్సు, ధనముతో భాగస్వాములయ్యారు అన్నారు. ప్రసాద్‌గారు బెహన్‌జీగారు ఇలాంటి సమాగంలో కేవలం మన కొరకే కాకుండా ఈ సత్య సందేశం అందరికీ వినిపించే భాగ్యం కలిగిందన్నారు. కావున ఇది గొప్ప పరోపకారం అన్నారు.

గురుపీఠంపై వ్రాసినది.
మానవుడు భగవంతుని యొక్క ఉత్తమరచన దాని విలువను కాపాడటం అత్యుత్తమము

లంగర్ భోజనాలు శకూడా సేవాదళం, కార్యకర్తలు చాలా ఉత్సాహంగా చేసారు.

ముఖ్యులైన ప్రసాద్‌గారి ప్రవచనంలో ఈ గ్రౌండ్, భోజనాలకి మరియు ఉదారంగా ఇచ్చిన జూపూడి నాగదమయంతిగార్కి కృతజ్ఞతలు తెలిపారు. మనల్ని చూసి నలుగురు నవ్వుతారని భయపడే జీవితంలో నలుగురితో నవ్వటం నేర్పించారు సద్గురువు అన్నారు.

మానవ ఐక్యత

– కమలా అరోడా, హైదరాబాద్

యుగప్రవర్తకులు బాబాగురుబచన్‌సింగ్‌జీ మహారాజ్‌గారు మరియు సమర్పిత సేవాదారులైన చాచా ప్రతాప్‌సింగ్‌జీ మరియు అన్యులైన అనేకమైన సంతులు ఎవరైతే తమ త్యాగనిరతిని చాటుకున్నారో వారందరికీ 24 వ తేదీ ఏప్రిల్‌లో హృదయపూర్వక శ్రద్ధాంజలి ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు ఏప్రియల్ నెల వచ్చినా, ఈ సంఘటనలన్ని కళ్ళలో మెదులు తాయి. ఆ సమయంలో వాతావరణం చాలా ఉత్తేజ పూర్వకంగా వుండేది. క్రోధము, వ్యధ సార్వజనీకంగా వుంది. మతచాందసులు మననుండి మన గురువుని దూరం చేశారు. ఆ సమయంలో నిరంకారీ జగత్తులో కలకలం చెలరేగింది. పగ తీర్చుకోవాలనే భావన ప్రతి నిరంకారీ భక్తుని మనసులో వుంది. ఇంతలో బాబా హర్‌దేవ్ సింగ్‌జీ మహారాజ్‌గారు పలికిన కొద్దివాక్యాలు చెలరేగుతున్న తుఫాన్‌ని చల్లార్చాయి. బాబాజీ, బాబా గురుబచన్‌సింగ్ జీ మహారాజ్‌గారు నా పితృదేవులతో పాటుగా గురువులు కూడా. మనము తప్పక ప్రతీకారం తీర్చుకుందాం. కానీ మరొక విధంగా తీర్చుకుందాము. ఈ ప్రతిచర్యద్వారా ఎటువంటి ప్రాణహాని జరగ కూడదు. పైగా ప్రాణాలు రక్షింపబడాలి.

బాబా గురుబచన్‌సింగ్‌జీ ప్రతీ మానవునికి మానవీయ గుణాలు కలిగించి, మానవ ఐక్యతను స్థాపించే ప్రయత్నము చేసేవారు. సమాజంలో చెలరేగుతున్న అకృత్యాలను మట్టుపెట్టే ప్రయత్నం చేసారు. వీటితో పాటుగా సమాజ శ్రేయస్సును కలుగజేసే ప్రయత్నాలు కూడా చేసారు. బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు కేవలం వాటిని ముందుకు తీసుకుని వెళ్ళటమే కాక, వాటికి రక్తదాన కార్యక్రమాన్ని కూడా జోడించారు. ఇది మానవ ఐక్యత దిశగా జరిగే ఒక మహాకార్యక్రమం. రండి, మానవ ఐక్యత యొక్క అంతరార్థం గురించి ఆలోచిద్దాం.

మానవ ఐక్యత అంటే, మానవుల మనసులో చెల రేగుతున్న స్పర్ధలు విడిచి వాటిని భావనాత్మకంగా మలుచుకోవటం. మానవుడు తన స్వస్వరూపాన్ని తెలుసుకున్నప్పుడే ఇది సంభవమౌతుంది. నేను ఎవరు? ఏమిటి? అనే సందేహాలకు సద్గురువే సమాధానాలు తెలుపగలరు. మానవులకు తమ స్వరూప దర్శనం చేయించటానికి సద్గురువులు అవతరిస్తారు. హే మానవా నీవు శరీరం కాదు, ఆత్మవి మరియు పరమాత్ముని అంశానివి అనీ తెలియచేస్తారు.

గురుబోధ హృదయంలో వీతం వేసు కున్నటువంటి వ్యక్తి, ప్రతీ మనిషిలో ప్రతి దృశ్యంలోను కేవలం హరిని మాత్రమే దర్శించగలడు.

అపుడు పరాయితనం ఉండదు. పవిత్ర గురు వాణిని అనుసరించి –

నాకో వైరీ నాహి బేగానా సగల్
సంగ్ హమ్ కవా బని ఆయా

అంతే, ఎవరూ శత్రువుల కారు. అందరూ నావారే అనేటువంటి సద్భావనలు మనసులో ఉన్నప్పుడు, మానవ ఐక్యత స్వతఃసిద్ధంగా ఏర్పడుతుంది. సద్గురు బాబాజీ అందరికీ ఈ సత్యాన్ని తెలిపి, ఈ భావనలను హృదయంలో స్థాపితం

చేస్తున్నారు. సంపూర్ణ అవతారవాణిలో తెలిపినట్లుగా

జోడ్ దియే జో తార్ డిలాఁ దే

ఓ సత్ గుర్ కహలాతాఏ

అంటే, హృదయ తీగలను కలిపే వారే సద్గురువులు అని పిలవబడతారు.

గురుకృపతో, హృదయాలను కలుపగల్గినపుడు, వారి మనసులలో శ్రద్ధా, ప్రేమ, ఉత్పన్నం అవుతాయి. అటువంటి వాతావరణంలో, ఈర్ష్యా, అహం, వైరము, ద్వేషానికి తావు ఎక్కడ ఉందని. హృదయంలో శ్రద్ధా, ప్రేమ అంకురాలు వికసించినపుడు, ఏకత్వం అనే భావన సహజంగానే ఏర్పడుతుంది.

బ్రహ్మజ్ఞాని అనాసక్తిగా, త్యాగభావంతో ఉండి, ఈ భావం తమ ఇంటినుండే మొదలు పెడతారా శ్రీరామునికి పట్టాభిషేకం జరిగే ముందు విధి వక్రించి, కైకేయి భరతునికి పట్టాభిషేకం, రామునికి 14 సం॥ల వనవాసం కోరింది. శ్రీరామచంద్రుడు, తల్లిదండ్రుల ఆజ్ఞను పాటిస్తూ సోదరుడైన భరతునికి రాజ్యాన్ని త్యాగం చేసి వనవాసం చేయటానికి అంగీకరించాడు. శ్రీరాముని జీవితం మనకు ఆదర్శ ప్రాయమైనది. మనం నిజంగా రాముణ్ణి ఆదర్శంగా తీసుకుంటే, మనం చిన్న చిన్న త్యాగాలకు సిద్ధపడాలి. దానితో ఇంట్లో శాంతి, ప్రేమలు నెలకొంటాయి. బాబాజీ అంటారు.

క్యూం న ఉన్‌కె ఘరోం మె ఖుశియోంకి బౌఛార్ హో

ప్యార్ కె రంగ్ రంగా జిన్‌కా సకల్ పరివార్‌హో

ప్రేమ గల పరివారంలో సుఖసంతోషాలు వెల్లివిరిస్తాయి అని మన కుటుంబ సభ్యుల భావాలకు మనం విలువ నివ్వకపోతే పరివారాన్ని ప్రేమ బంధంలో బంధించలేదు. అటువంటి అప్పుడు మనము మానవ ఐక్యతను గూర్చి మాట్లాడటానికి మనకు అధికారం ఉండదు. కేవలం ఉపన్యాసల వల్ల ఐక్యత ఏర్పడదు. దానికి కర్మ చేయాలి. ఈనాటికి, కొందరి కుటుంబాల్లో అలాంటి దూరాలు ఇంకా ఉన్నాయి. అంటే దాని అర్థం వారికి జ్ఞానం అర్థం కాలేదా అని సద్గురువులపై వారికి పూర్ణవిశ్వాసం లేదని అర్థం. ఎంతవరకైతే జ్ఞానం అంతరంగంలో ఇమడదో, అప్పటివరకూ ఆనందం అనే పూలు వికసించవు. మన మనస్సుల్లో అలా విశ్వాసం పెంపొందాలి.

దేన్ హార్ ప్రభూ ఏక్ హై దూసర్ నహీఁ కోయ్

భావం: కేవలం పరమాత్ముడే దాత, మరి వేరెవరూ కారు అని.

సద్గురువులు ప్రసన్నులైతే, గౌరవము, సత్కారము, ధనము సంపద అన్నీ గురుభక్తుని జీవితంలో రాగలవు.

సంత్‌నిరంకారీ మిషన్ కేవలం ఒక వర్గానికి చెందినది కాదు పైగా అందరికీ వర్తిస్తుంది. మానవ ఐక్యత సనాతన ధర్మాన్ని ఆశ్రయించుకుని ఉంది. శాశ్వత ధర్మము, మానవత్వము. మన ఋషులు, మునుల సందేశం–

సర్వే భవంతు సుఖినః

సర్వే సంతు నిరామయః

సర్వే భద్రాణి పశ్యంతు మా

కశ్చిదు ద్రుఃఖ్ భాగ్భవేత్తు

అంటే మనము ముస్లిమ్‌గా చెప్పుకుంటే మన గురువులు, ప్రవక్తలు మొదలగు పూజ్యవిభూతిల సందేశం–

యహ పహలా సబక్ హై కితాబే హిదా కా

కి మఖ్‌లూక్ సారీ హై కున్బా ఖుదా కా

భావం: మన పవిత్ర గ్రంథం ముందుగా ఏమని తెలియజేస్తోందంటే ఈ మానవ పరివారం అంతా ఈశ్వరునిది. అంటే మొత్తం పరివారం పరమాత్మునికి చెందితే మనము ఎవ్వరిని ద్వేషించగలము? ఈ ఆదేశాలను ఉపదేశాలను పాటించవలసిన అవసరం ఎంతైనా వుంది. అప్పుడు ఎవరూ పరాయివారిగా అనిపించరు. మనము శిష్యులమైతే, మన గురువుల ఆదేశం

ఏక్ పితా ఏకస్ కె హమ్ బారిక్

భావం: ఒకే తండ్రి యొక్క సంతానము మనము అంతా అని. మనమంతా ఒకే తండ్రి సంతాన మైనప్పుడు ఎవరిని ద్వేషించగలము? ఎవరియెడల వైరము, ఈర్ష్యా కలిగి వుంటాము. మనము సద్గురువును మన గురువుగా భావిస్తే, వారి పలుకులు సత్య మవుతాయి. వాటిని పాటించాల్సింది కూడా మనమే. అన్ని ధర్మగ్రంథాలు పరమాత్ముడు ఒక్కడే అని సృష్టికర్త ఒక్కడే అని తెలియచేస్తున్నప్పుడు, ధర్మంపేరుతో ఈ యుద్ధం గొడవలు ఎందుకు జరుగుతున్నాయి? మనము మన గురువులు, ప్రవక్తల వచనాలను, సిద్ధాంతాలను ఎందుకు పాటించలేకపోతున్నాము? మన హృదయ వైశాల్యం పెంచుకొని, మానవ జాతి మొత్తాన్ని అందులో దాచుకోవాలి. అటువంటి భావనలు కలిగి ఉన్నప్పుడు, మానవ ఐక్యత స్థాపితం అవుతుంది. సౌభ్రాతృత్వం సహజంగా ఏర్పడుతుంది.

సంత్ నిరంకారీ మిషన్ యొక్క ప్రతి దృష్టికోణం మానవ ఐక్యత దిశగానే నడుస్తుంది. సద్గురుబాబాజీగారి ఆదేశానుసారం రక్తదాన శిబిరాలు నిర్వహించ బడతాయి. అందులో ప్రభు భక్తుల శిబిరాలు నిర్వహింప బడతాయి. అందులో ప్రభు భక్తులు వేలకొలదీ, తమ రక్తాన్ని దానం చేస్తారు. ఇదేకాకుండా, ఎప్పుడు ఎవరికి రక్తం అవసరమైతే మానవులు తమ రక్తాన్ని దానం చేసి, వారిని రక్షిస్తారు. వారందరి హృదయాల్లో రక్తలేమి కారణంగా ప్రాణి పోకూడదనే భావన. వారి మనసుల్లో వుంటుంది. వారు ఇవ్వబడిన రక్తం ఎవ్వరి నాడులలో ప్రవహిస్తుందో వారికి తెలియదు. పైగా ఎవరి శరీరంలో ఈ రక్తం ప్రవహించి రక్త సంబంధం ఏర్పడుతుందని ఆనందిస్తారు. దీనితోపాటుగా, నిరంకారీ సత్సంగము, సమాగము, ఏగ్రామంలో అయితే కొన్ని వర్గాల జాతులు, భాషలవారు మరియు సంస్కృతుల వారు, ప్రభు ప్రేమలో ఒక చోట కూర్చుని సత్సంగంలో పాలుపంచుకుని, సాక్షాత్తు సద్గురువుల దర్శనం పొంది ఆనందం పొందుతారు. ఈ సత్సంగం మానవ ఐక్యతకు ఒక సజీవ ప్రమాణం.

ఇక్కడ ప్రతి మానవుని భావనలు, ఆలోచనలు, ప్రేమ శ్రద్ధా ఒకేలాగా వుంటాయి. మనసు మారితే స్వభావం మారుతుంది. దానితో జీవన విధానం మారుతుంది. దానికనుగుణంగా జీవన దిశ, దశా రెండు సహజంగా మార్పు చెందుతాయి. ఇది అంతా సత్సంగం ద్వారానే జరుగుతుంది. అపుడూ అందరు మనవారిగానే కన్పడతారు.

బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్‌గారు ఈ గొప్ప మిషన్ యొక్క పీఠాధిపతులు. మార్గదర్శకులు. వారి సాన్నిధ్యం, మరియు నేతృత్వంలో ఈ మిషన్ తన సిద్ధాంతాలతో మున్ముందుకు వెడుతూ, ప్రపంచానికి సుఖం సోదరత్వం మరియు మానవ ఐక్యత స్థాపించి, ప్రతీ మానవుడు తృప్తిగా శ్వాసలు తీసుకునేలాగా తోడ్పడుతుంది.

అనువాదం : రజియా నిరంకారీ, హైదరాబాద్.

విశాఖపట్నంలో గురుపూజా దివస్

– పి.వి.రావు, విశాఖపట్నం

ది.23 ఫిబ్రవరి 2011 ఉదయం 7 గం॥లకు విశాఖలోని క్రాంతినగర్ సత్సంగ్ భవన్ సమీపంలో వున్న రోడ్లను ఊడ్చి శుభ్రం చేయు"సఫాయి అభియాన్" కార్యక్రమంలో సేవాదళము మరియు సత్సంగ సభ్యులే కాక గాజువాక మున్సిపల్ కార్పోరేషన్ సేనిటరీ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన ఉద్యోగులు కార్పోరేటర్ శ్రీ తాడిసత్యనారాయణగారితో సహా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. "Cleanliness is next to goodliness" నినాదంతో కూడిన బ్యానర్ పట్టుకుని ఈ పరిశుభ్రత కార్యక్రమం ప్రారంభించి ఆయా పరిసరాలన్నీ శుభ్రం చేయుట జరిగినది.

అదే రోజు సాయంత్రం 4 గం॥లకు "Plant trees and save world" మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి "**वृक्ष लगाओ विश्व बचाओ**" మొదలగు నినాదాలతో కూడిన బ్యానర్లు పట్టుకుని మహాపురుషులు పెద్ద సంఖ్యలో ఆయా ప్రాంతాల్లోని రోడ్డుకు ఇరువైపుల మొక్కలను నాటడం జరిగింది.

సాయంత్రం 6 గం॥ నుండి 8 గం॥ల వరకూ క్రాంతినగర్ (గాజువాక) సత్సంగ్‌భవన్ వద్ద విశాల సత్సంగము ప్రముఖులైన గోపిగారి అధ్యక్షతన జరిగింది. పెద్ద సంఖ్యలో (సుమారు 7 వందల మంది) ఈ సత్సంగములో పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో గురుపూజా దివస్

– కె. వెంకటేశ్వరరావు, తాడేపల్లిగూడెం

తాడపల్లిగూడం సత్సంగ్ భవనెలొ సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ జన్మదిన వేడుకలు భక్తులు శ్రద్ధా, ప్రేమ మరియు భక్తుల మధ్య వైభవంగా జరిగింది.ది. 23.2.11న తేదీ ఉదయం 10 గం॥ల నుండి మధ్యాహ్నం 1 గంటవరకు సత్సంగము జరిగెను. సత్సంగ భవనము ముగ్గులు మరియు పూలతో అలంకరించబడి ఉండెను.

విశాఖపట్నం నుండి వచ్చిన శ్రీ పి.వి. రావుగారు గురుపీఠము నలంకరించియుండగా తాడేపల్లి గూడెం ప్రముఖులైన శ్రీ కె.వెంకటేశ్వర రావుగారు సత్సంగ కార్యనిర్వాహకమును సాగించిరి. అనేకమంది భక్తులు తమ గేయములు మరియు వ్యాఖ్యల ద్వారా గురుపూజా దివస్ యొక్క ప్రాముఖ్యతను ప్రభు–పరమాత్మ యొక్క గుణ గణాలను శ్రవణము చేసిరి. శ్రీ పి.వి.రావుగారు గురుపూజాదివస్ యొక్క విశిష్టతను తెలుపుచూ "సద్గురువు శరీరము కాదు – బ్రహ్మజ్ఞానము కనుక బాబాహరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ మనందరికీ ఒకే బ్రహ్మజ్ఞానమునుపంచారు కనుక గురుపూజా దివస్ మనందరి జన్మదినముగా భావించి కడు ఉత్సాహముతో గురుశిష్యులందరూ దీన్ని జరుపుకుని ఆనందించవలసియున్నదని" అన్నారు.

పుట్టిన రోజు పండగే అందరికీ మరి పుట్టింది ఎందుకో తెలిసేది ఎందరికీ? అన్నట్లు పుట్టిన రోజు సంబరాలు జరుపుకొనుట అందరికీ ఆనంద దాయకమే అయినప్పటికీ పుట్టినది ఎందుకో తెలుసుకొనుట ప్రతీ మానవునకూ తెలిసిననాడే కనువిప్పు కలుగునని బోధించారు. ఈ సత్యాన్ని తెలిసినవారు మాత్రమే మోక్షానికి, మోక్షసాధనకు శ్రద్ధ చూపుదురు. తెలియనివారు జనన మరణ చక్రంలో పడి నలుగుదురు అన్నారు.

సాధు మహాపురుషులారా! మీ అందరి దర్శన భాగ్యంతో దాసుడికి అమితానందము కలుగుచున్నది. గతంలో కూడా ఇదే సందేశాన్ని ఇక్కడకు వచ్చి నప్పుడు ఇవ్వడం జరిగింది. సత్యసందేశాన్ని విని దానిపై నడిచేవారు అతి తక్కువమంది ఉంటారు. కనుక పదే పదే అదే సందేశాన్ని ఇవ్వవలసి వచ్చుచున్నది.



An impressive view of the mega congregation held in Gurdaspur (Punjab)

Sewadars of Nirankari Exhibition seeking blessings of Rev. Nirankari Rajmataji in Dwarka (Delhi)

Huge assemblage of devotees and family members gathered on the occasion of Shardhanjali Samaroh of Rev. Rajkavi Ji (Inset) in the august presence of Satguru Babaji, Rajmataji and Pujya Mataji

Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

APRIL 2011
Hyd. Postel Regd. No. H/HD 951/2009-11



Satguru Babaji, Nirankari Rajmataji and Pujya Mataji blessing devotees on the New Year Day Samagam in Delhi

Huge assemblage at the Samagam held in Jammu

Local devotees of Mendar (J&K) heartily welcoming Satguru Babaji and Pujya Mataji

Posted at Hyderabad. Prescribed dates 7th & 8th